# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 30 ❖ Issue - 3 ❖ January 2023



# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

***Chowdary 'Charlie' Yalamanchili, President***

**www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com**

**(281) 444-1585 Phone • (832) 415-0333 Fax**

**4420 Cypress Creek Parkway • Houston, TX 77068**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-30 Issue-3
January 2023

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం: సినీనటి జమున
చిత్రకారుడు: గిరిధర్ అరసవిల్లి



తానా 23వ మహాసభల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం 14



తానా ఆదరణకు సత్కారం 18

నివాళి
సినీనటి జమున 28



ఖమ్మంలో తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలు 16





బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసిన తానా ఫౌండేషన్, తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ 21



వెంకటాయపాలెంలో ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ 22

వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
ఆలాపన - 1 32



## ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
మహబూబాబాద్ జిల్లాలో బాలికలకు సైకిళ్ల అందజేత ... 18
ఖమ్మం రూరల్ గ్రామంలో కుట్టుమిషన్లు, దుప్పట్ల పంపిణీ ... 21
మెరిట్ విద్యార్థినికి లాప్‌టాప్ వితరణ ... 23
Aadarana Program at Kalluru ... 23
TANA Food Drive & Toys Distribution ... 24
TANA Mid West Food Drive ... 25
తానా-మంచి పుస్తకం పిల్లల కథల పోటీ ప్రకటన ... 26
తానా నవలల పోటీ-2023 ప్రకటన ... 27
కథ
మిస్ట్
- యండమూరి వీరేంద్రనాథ్ ... 40
2023లో హడావిడి వీటిదే
- శ్రీ అట్లూరి & జలపతి ... 48





# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు!

రెండేళ్ల క్రితం కంటే, 2022 సజావుగానే నడిచినట్లు భావించాలి. కోవిడ్ బారినుండి పూర్తిగా బయటపడకపోయినా మృత్యువాతలు లేకపోవడం పెద్ద ఉపశమనం. మెల్లగా మామూలు జీవితంలోకి ప్రవేశించాం అన్న భావన రోజురోజుకీ స్థిరపడుతోంది. కోవిడ్‌ని విస్మరించేలా క్రితం ఏడాది మొదట్లో మొదలైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రావణకాష్టంలా కాలుతూనే వుంది. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు ఇరువైపులా.

ఈ ఏడాది యుద్ధం ఆగిపోవాలని కోరుకుందాం.

ఈసారి ఆస్కార్ అకాడమీలో తెలుగు పాటకి ప్రవేశం వచ్చింది.

మిగతా పాటలన్నిటినీ దాటుకొని తెలుగువాడి చేతికి ఆస్కార్ వస్తుందని ఆశిద్దాం. కీరవాణి, రాజమౌళి బృందానికి అభినందనలు.

అనుకోని అవాంతరాల వలన ఈనెల పత్రిక ఆలస్యంగా వచ్చింది. రెండ్రోజుల క్రితం ప్రముఖ నటి జమున లేరన్న వార్త తెలిసింది. నటులు రామారావు, నాగేశ్వరరావు ఎంత పాపులరో నటీమణులు సావిత్రి, జమునా కూడా అంతే పేరు తెచ్చుకున్నారు. ఆ తరంవారు ఒక్కొక్కరే నిష్క్రమిస్తున్నారు.

వారి నుండి స్ఫూర్తి పొందేలాగానే వారు కళని గౌరవించారు.

జమున ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిద్దాం.

జమున గౌరవార్థం ఈ సంచిక ముఖచిత్రం వేసాము.

అడగ్గానే బొమ్మ గీసిచ్చిన గిరిధర్ అరసవల్లిగారికి కృతజ్ఞతలు.

ఎప్పటిలాగానే ఈ సంచికలో జ్ఞాపకాలూ, కథలూ, వ్యాసాలూ, సినిమా కబుర్లు, తానా విశేషాలు మిమ్మల్ని అలరిస్తాయని ఆశిస్తూ...

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యవర్గానికీ అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు!

తానా చైతన్యస్రవంతి 2022లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అద్భుతమైన సమాజసేవ, సాంస్కృతిక కార్యక్రమాలకి శ్రీకారం చుట్టాము.

'అంకిత సేవాభావం-అద్భుత కళాధామం' అన్న నినాదంతో మొదలుపెట్టి వివిధ సేవా కార్యక్రమాలలో 50కి పైగా నేత్ర శిబిరాలు నిర్వహించాము. అలాగే ఎంతోమంది విద్యార్థుల చదువులకి మిలియన్ డాలర్ల విరాళాలు అందించాము. ఇవి కాకుండా రైతులకు 500 వ్యవసాయ యంత్రాలను, స్కూలు పిల్లలకి ఆటలు ఆడుకునేందుకు కావల్సిన పరికరాలను, వికలాంగులకు 50కి పైగా వీల్ ఛెయిర్లు విరాళంగా అందించాము.

ఇవి కాకుండా క్యాన్సర్ క్యాంపులూ, నేత్ర శిబిరాలూ, డెంటల్ క్యాంపులూ వంటివి ఎన్నో నిర్వహించాము.

ప్రతీ నెలా పత్రికలో ఈ సేవా కార్యక్రమాల వివరాలు ఫోటోలతో సహా పొందుపరుస్తూనే వున్నాము.

నిజానికి ఈ సేవా కార్యక్రమాలే తానా సంస్థకి ఊపిరి.

తానా పేరు చెప్పగానే ప్రతీ ఊళ్లోనూ వినిపించేది ఈ సేవా కార్య క్రమాల గురించేనని సవియనంగా విన్నవించుకుంటున్నాను. గోదావరి జిల్లాల్లో మద్దూరు దగ్గర రైతు కోసం కార్యక్రమాలు చేపట్టి, విజయవంతంగా నిర్వహించాము. అలాగే విద్యార్థులకి పుస్తకాల పంపిణీ, ఆట స్థలాల

ఏర్పాటు వంటివి చేసాము. రాజమండ్రి, దువ్వ, నల్లజెర్ల, మద్దూరు గ్రామాల్లో పైన చెప్పిన కార్యక్రమాలు నిర్వహించాము.

సిరివెన్నెల సీతారామశాస్త్రిగారి సంస్మరణలో భాగంగా సిరివెన్నెల సమగ్ర సాహిత్యం ఆరు సంపుటాలుగా తేవాలన్న అభిలాషతో వున్నాము. ఇప్పటివరకూ రెండు సంపుటాలు ప్రచురించాము. ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు, మాన్యులు నూతలపాటి వెంకటరమణగారి చేతుల మీదుగా రెండు, మూడు సంపుటాలు ఆవిష్కరించాము.

రైతు కోసం కార్యక్రమం సందర్భంగా 5000 మందికి పంపుసెట్లూ, వివిధ వ్యవసాయ పరికరాలూ ఉచితంగా అందించాము.

కె.ఎల్. యూనివర్శిటీలో తానా సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించాము. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా కళాకారులు పాల్గొని విజయవంతం చేసారు. తానా అన్నపూర్ణ కార్యక్రమాన్ని గుంటూరులో ప్రారంభించాము.

ఇహ అమెరికా వరకూ వస్తే న్యూయార్‌లోనూ, డల్లాస్ నగరంలోనూ ఫుడ్ డ్రైవ్ నిర్వహించాము. ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము; అందులో కొన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నాను.

ఆస్కార్ అవార్డ్ ఎంపికలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాట ఎంపిక కావడం తెలుగువారు గర్వించదగ్గ వార్త. మనవాళ్లకి తప్పకుండా ఆస్కార్ వస్తుందని నా నమ్మకం. సంగీత దర్శకులు కీరవాణికి, దర్శకుడు రాజమౌళికి తానా తరఫున అభినందనలు. ఆస్కార్‌లో తెలుగువారి బావుటా ఎగరెయ్యాలని ఆశిద్దాం!

మరిన్ని విశేషాలతో మరలా వచ్చేనెల కలుసుకుందాం!

నమస్సులతో...

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Tagore Mallineni**
*Media Coordinator*




**Srinivas Kukatla**
*Event Coordinator*




**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Nagamalleswara Panchumarthi**
*Appalachian*


**Srinivas Vuyyuru**
*Capital*


**Sateesh Kommana**
*DFW*


**Sunil Koganti**
*Mid-Atlantic*


**Hanumantha Cherukuri**
*Midwest*


**Pradeep Kumar Gaddam**
*New England*


**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*


**Srinivas Gogineni**
*North*


**Sai Bollineni**
*North Central*


**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*


**Ravichandra Vadlamudi**
*Ohio Valley*


**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*


**Kishore Yarlagadda**
*South Central*


**Ratna Prasad Gummadi**
*South West*


**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023


**Dr. Hanumaiah Bandla**
*Chairman*


**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*


**Lakshmi Devineni**
*Treasurer*


**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*


**Srinivas Lavu**
*Director*


**Dr. Chowdary Jampala**
*Director*


**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*


**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*


**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*


**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*


**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*


**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*


**Srikanth Polavarapu**
*Treasurer*


**Ramakanth Koya**
*Trustee*


**Ravi Samineni**
*Trustee*


**Viswanath Nayunipati**
*Trustee*


**Suresh Puttagunta**
*Trustee*


**Srinivas Chand Gorrepati**
*Trustee*


**Kiran Gogineni**
*Trustee - Non Donor*


**Purushotham C Gude**
*Trustee - Non Donor*


**Vinay Maddineni**
*Trustee - Non Donor*


**Srinivas Oruganti**
*Trustee - Non Donor*


**Sumanth Ramsetti**
*Trustee*


**Vidyadhar Garapati**
*Trustee - Donor*


**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ______________________________ Phone: ______________________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**

**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



## Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair

# తానా 23వ మహాసభల నిర్వహణ, సమన్వయ కమిటీల సమావేశం

ప్రవాస తెలుగు సంఘాల్లో ప్రథమ సంస్థ ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ద్వైవార్షిక మహాసభల గురించి తెలుగువారికి ప్రత్యేకంగా తెలియజేయవలసిన అవసరం లేదు. తెలుగుజాతి ఖ్యాతి, సంస్కృతి, సంప్రదాయాలను ఉత్తర అమెరికా తెలుగు ప్రజల ముంగిటకు తెచ్చే ప్రవాస తెలుగువారి పండగ తానా మహాసభలు. ప్రతి రెండేళ్లకొకసారి అంగరంగ వైభవంగా జరిగే తానా మహాసభలకు ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ మహమ్మారి కారణంగా 2021లో అంతరాయం ఏర్పడడంతో, ఈ సంవత్సరం జులై 7 నుండి 9వ తేదీ వరకు ఫిలడెల్ఫియా నగరంలో జరగబోయే తానా మహాసభల కోసం ఇటు ఉత్తర అమెరికాలో అటు భారతదేశంలోని తెలుగు ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

23వ తానా మహాసభల కోసం అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రం, కాలేజీవిల్ నగరంలోని కమ్యూనిటీ మ్యూజిక్ స్కూల్ ఆడిటోరియంలో జనవరి 22వ తేదీ, ఆదివారం నాడు తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి శంఖం పూరించగా, మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక 23వ తానా మహాసభల సమన్వయ కమిటీల నియామకాలకు విశేష స్పందన లభించింది. తెలుగు బాష, సంస్కృతిపై, మాతృభూమిపై మక్కువ ఉన్న మూడు వందలమందికి పైగా తానా సభ్యులు మేము సైతం అమ్మలాంటి తానా కోసం అని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జులై 7,8,9వ తేదీలలో ఫిలడెల్ఫియాలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జరగబోయే తానా మహాసభలను జయప్రదం చేసేందుకు తమ తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

23వ తానా మహాసభలను విజయవంతంగా నిర్వహించడానికి తానా అధ్యక్షులు అంజయ్యచౌదరి, సమన్వయకర్త రవి పొట్లూరి మహాసభల ముఖ్య



కమిటీల గురించి వివరించి, బాధ్యులను ప్రకటించి ఆసక్తిగల వారి వివరాలు నమోదు చేసుకుని వారికి కూడా బాధ్యతలు అప్పగించారు. మహాసభల కార్యదర్శిగా సతీష్ తుమ్మల, కోశాధికారిగా భరత్ మద్దినేని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా రవి మందలపు, ఇండియా వ్యవహారాల డైరెక్టర్‌గా వంశీ కోట, జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్ కూకట్లకు భాద్యతలు అప్పగించారు. తానా మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముప్పైకు పైగా కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా అక్కడకి విచ్చేసిన తెలుగువారిలో కొందరు ఫిలడెల్ఫియాలో 2001లో జరిగిన 13వ తానా మహాసభల గతానుభూతులను నెమరువేసుకున్నారు.




ఈ కార్యక్రమంలో తానా కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్యాధర్ గారపాటి, రీజినల్ కో-ఆర్డినేటర్లు సునీల్ కోగంటి, వంశీ వాసిరెడ్డి పాల్గొన్నారు.









తానా చైతన్య స్రవంతి

# ఖమ్మంలో రవి సామినేని ఆధ్వర్యంలో డిశెంబరు 6న తానా చైతన్య స్రవంతి



డిసెంబర్ 6న ఖమ్మం కెఎల్‌సిలో ఆరుగురు వికలాంగులకు మూడు చక్రాల స్కూటర్‌లు, 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను, కస్తూరిబా బాలికల హాస్టల్‌కు టీవి తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, పూర్వ అధ్యక్షులు, తదుపరి అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, ఫౌండేషన్ ట్రస్టీ విశ్వనాధ్ నాయినిపాటి, సామినేని ఫౌండేషన్ అధ్యక్షులు సామినేని నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, అశోక్ బానోతు, చావా లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా అందచేసారు.










## తానా ఆదరణ


# తానా ఆదరణకు సత్కారం

సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్న వికలాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి అన్నారు. అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావ్యా కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వికలాంగుల హక్కుల కోసం పోరాడాలన్నారు. వారికి సేవ చేసే భాగ్యం దేవుడు ఇచ్చిన వరమన్నారు.

సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు అండగా నిలిచే తానా ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ మాట్లాడుతూ, తానా ఫౌండేషన్ నుంచి చాలా కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం 80 కోట్లతో ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు లాప్‌టాప్‌లు, రగ్గులు పంపిణీ చేసారు. అనంతరం తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణని, రవి సామినేని ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, మిమిక్రీ రమేష్, యుగంధర్, కృష్ణారావు, సింగర్ ధనంజయ, పంది శ్రీనివాస్, పులిపాటి శ్రీనివాస్, సరిత, భిక్షపతి, వెంకటస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# మహబూబాబాద్ జిల్లాలో బాలికలకు సైకిళ్లు అందజేత



మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, గోపాలపురం ఉన్నత పాఠశాలలో 13 మంది బాలికలకు తానా ఆదరణ కార్యక్రమంలో భాగంగా 13 సైకిళ్లు అందజేశారు. తానా ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ యార్లగడ్డ వెంకటరమణ చేతుల నుండి సాయం పొందిన ఈ మారుమూల గిరిజన గ్రామాల నుంచి నడిచి వస్తున్న ఆడపిల్లల మోహాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. పాఠశాల సమయం ముగిసిన తరువాత బిక్కు బిక్కుమంటూ డొంక రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే ఈ అమ్మాయిలు రవి సామినేనికి, తానా దాతలకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ❁





# బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసిన తానా ఫౌండేషన్, శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్

తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్లూరి జయశేఖర్ ఆర్థిక సహాయంతో ఇంటి నుండి పాఠశాలకు 3 కి.మీ. దూరం నడిచివెళ్లే బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసారు. ఇరవెండి గ్రామంలో పాఠశాలకు ఇబ్బంది పడి నడిచి వస్తున్న లక్ష్మీప్రసన్న, రమ్యశ్రీ, నీహారిక మొదలైన ఆరుగురు బాలికలను గమనించిన వంశీకృష్ణ అభ్యర్థన మేరకు తానా ఫౌండేషన్ స్పందించింది. తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ట్రస్టీ రవి సామినేని, జయశేఖర్‌ల కృషితో అనేక గ్రామాలకు చెందిన 500మంది బాలికలకు ఇప్పటికే సైకిల్స్ అందజేశారు. ఇప్పుడు తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయ శేఖర్ ఆర్థిక సహాయంతో స్థానిక సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యా, ఐటీసీ చీఫ్ అడ్మిన్ మేనేజర్ చెంగల రావు, పీఏసీఎస్ ఛైర్మెన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, తహశీల్దార్ కార్యాలయం యూడీసీ కీర్తి చేతుల మీదుగా బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు.







# ఖమ్మం రూరల్ గ్రామంలో కుట్టు మిషన్‌లు, దుప్పట్లు పంపిణీ





సత్య మార్గం సొసైటీ సర్వీసెస్ సొసైటీ అధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి వారికి తానా తరుపున సామినేని ఫౌండేషన్ చైర్మన్ సామినేని రవి సమకూర్చిన 33 కుట్టు మిషన్‌లను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణల చేతుల మీదుగా కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ పాల్గొనగా, కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని స్థానిక సమన్వయకర్త బండి నాగేశ్వరరావు సమన్వయ పరిచారు.



# ఎ. వెంకటాయపాలెంలో examination kits అందజేత

ఖమ్మం రఘునాథపాలెం మండలంలోని. ఎ. వెంకటాయపాలెం హైస్కూల్‌లో 4 కిలోమీటర్ల దూరం నుండి నడిచి వచ్చే ఆరుగురు బాలికలకు తానా ఆదరణ కార్యక్రమంలో భాగంగా సైకిళ్లు అంద జేయడం జరిగింది. పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో తానా ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీ యార్లగడ్డ వెంకటరమణ సైకిళ్లతో పాటు 10వ తరగతి చదువు తున్న 50 మంది విద్యార్థులకు examination kits





అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్ బండి నాగేశ్వర రావు, ఇతర తానా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులు తానావారికి, వీటిని సమకూర్చిన రవి సామినేనికి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఖమ్మంలో నిరుపేద మెరిట్ విద్యార్థినికి లాప్‌టాప్ వితరణ

తానా ఎలక్టెడ్ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని చేతుల మీదుగా మెరిట్ విద్యార్థినికి లాప్‌టాప్ అందజేసారు. ❁



# Aadarana Program At Kalluru, Khammam Dist.

TANA Foundation-Adharana Program at Kalluru, Khammam Dt. Rugs, sewing machines, computers and Raitu kits are distributed by Sattupalli MLA Sandra Veeraiah. Thank you Samineni for coordination of this program. special thanks to Bandi Nageswara Rao. ❁






# TANA Food Drive & Toys Donation

Tank the NY team for their efforts in making the Food Drive/Toys donation event a grand success.

Thanks to Sailaja Challapalli, Harisankar, Ranjeeth Kyatham, Rajitha Kalluri and Sumanth Ram for donation. And also Sivaparvathi Thagirisa for donating Toys/canned food and also Prasad Kambhampaty for donating Pizza's.

Special thanks to Prasad Kambhampaty for choosing and contacting Wyandanch Veterans Association, N for the food drive and helped it through successfull execution and they are very happy.








# TANA Mid West Food Drive

On the occasion of new year 2023, TANA - MidWest leadership has donated food items, medicines to Mary Wilkinson food pantry in Aurora on January 1st 2023.

Special thanks to TANA leader Hema Kanuru for his efforts and donations.




Thanks to President Anjaiah Chowdary Lavu, local TANA leadership Hanu Cherukuri (RC), Krishnamohan Chilamkur, Ravi Kakara, Sandeep Yellapalli, Chiru Galla, Kundan, Prudhivi, Pavan, Raghava, Rama Krishna.




Razberry's
Making Moments Memorable

YOUR DAY ... YOUR VISION

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

## తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం
# తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) 23వ మహాసభలు 2023 జులై 7, 8, 9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా తానా వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా బాలసాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023** కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్ ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రెట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10-12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ-1:** కథ సారాంశం, నమూనా బొమ్మలు మాకు 2023 జనవరి 15 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ-2:** ఈ దశకి సుమారు 10 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 10 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2023 మార్చి 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా - మంచి పుస్తకం కలిసి 2023 జులై నాటికి ప్రచురిస్తాము. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: info@manchipustakam.in**

| లావు అంజయ్య చౌదరి | కన్నెగంటి చంద్ర | జంపాల చౌదరి | కె. సురేష్ |
|---|---|---|---|
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |

# తానా నవలల పోటీ - 2023

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017 నుంచి తానా తిరిగి నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎన్నికైన **శప్తభూమి, నీల, ఒంటరి, కొండపొలం, మున్నీటి గీతలు, అర్ధనారి** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కొండపొలం నవల సినిమాగా రూపొందింది. శప్తభూమి, మున్నీటి గీతలు నవలలు కూడా ఆ దారిలోనే ఉన్నాయి. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్దతకు ఈ పోటీల వల్ల సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా 2023 జులై 7,8,9 తేదీలలో ఫిలడెల్ఫియాలో జరగనున్న 23వ తానా మహాసభల సందర్భంగా తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎన్నిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు తప్పనిసరిగా స్పష్టమైన చేతిరాతతో కాని, డిటిపి చేసికాని పంపాలి.
- డిటిపి చేసిన నవలలను **2023tananovel@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పై ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా పూర్తి బహుమతి తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎన్నికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**
- **2021లో బహుమతి పొందినవారు ఈ పోటీలో పాల్గొనరాదు.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 31 మార్చి 2023**

---


*రచనలు పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి–2,**
**'ఏ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్–500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**040–2970 1939**
**Email: 2023tananovel@gmail.com**

**లావు అంజయ్య చౌదరి**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

# నివాళి...

# హీరో జమున

- సాయిబ్రహ్మానందం గొర్తి

**తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్లుగా రాణించిన వాళ్లు చాలా మందే ఉన్నారు. అందులో కొంతమంది మాత్రమే తమదైన నటనా ప్రతిభతో ప్రేక్షకుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి వారిలో సీనియర్ హీరోయిన్ జమున ఒకరు. దాదాపు 30 ఏళ్ల పాటు హీరోయిన్‌గా రాణించిన జమున వందలాది పాత్రలు పోషించారు. కానీ 'వినాయకచవితి', 'శ్రీకృష్ణ తులాభారం' చిత్రాల్లో సత్యభామ పాత్ర పోషించి మెప్పించారు. ఇప్పటికీ తెలుగు వాళ్లకి సత్యభామ అంటే జమునే.**

**తెలుగులోనే కాదు... కన్నడ, తమిళం, హిందీ సినిమాల్లో కూడా నటించి ఘనవిజయాలనే అందుకున్నారు. ఆమె నటించిన మిస్సమ్మ, ఇల్లరికం, ఇలవేల్పు, లేతమనసులు, గుండమ్మ కథ చిత్రాలు విజయవంతమయ్యి రజతోత్సవం జరుపుకున్నాయి.**

**1936 ఆగస్ట్ 30న హంపిలో జమున జన్మించారు. 1953లో పుట్టిల్లు సినిమాతో సినీ ఆరంగేట్రం చేశారు. తెలుగులో దాదాపు 150కి పైగా సినిమాల్లో నటించారు. సంతోషం, మిస్సమ్మ, చిరంజీవులు, తెనాలి రామకృష్ణుడు, దొంగరాముడు, బంగారు పాప, వద్దంటే డబ్బు, చింతామణి, భూకైలాస్, భాగ్యరేఖ, గుండమ్మకథతోపాటు పలు హిట్ చిత్రాల్లో నటించారు. 1964, 1968లో ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, 2008లో ఎన్టీఆర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అందుకున్నారు. 1989లో రాజమండ్రి కాంగ్రెస్ ఎంపీగా జమున విజయం సాధించారు.**

**86 ఏళ్ల వయసులో జనవరి 27 ఉదయం జమున ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. వారికి నివాళులు అర్పిస్తోంది తానాపత్రిక.**



సినిమా అనేది సమిష్టి కళ. ఎంతోమంది కళాకారులు కృషిఫలితమే ఆ దృశ్యరూపం. కానీ భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు చిత్ర రంగంలో హీరోలకి లభించే ప్రాముఖ్యత అన్ని రకాలుగా ఎవరికీ దక్కేది కాదు. అది పాత్ర నిడివి కావచ్చు, పారితోషికం కావచ్చు. సినిమా రంగం 'హీరో' అనబడే పాత్ర చుట్టూతా ప్రదక్షిణం చేస్తూనే ఉండేది. ఇప్పటికీ అదే పరిస్థితి. డెబ్భైయ్యేళ్లుగా అదే పరిస్థితి కొనసాగుతోంది.

సినిమా మొత్తం హీరోల చుట్టూ తిరిగే పరిస్థితుల్లో తమకంటూ ఒక ప్రత్యేకతా, ప్రాధాన్యతా, గుర్తింపు కోసం నిలబడిన నటీమణులు చాలా తక్కువ. అలా తనకంటూ ఒక ప్రాధాన్యతా, ప్రత్యేకత నిలుపుకున్న నటీమణి జమున.

అది ఎంతలా అంటే- కొన్ని పాత్రలకు జమున తప్ప ఎవరూ చేయలేరు అన్నంతగా. తన వజ్రోత్సవ సినిమా ప్రయాణంలో జమున ఆత్మగౌరవపు బాట వేరు. చివరి వరకూ అదే తీరూ,

తత్వమూ. నటిగా, వ్యక్తిగా జమునకి సాటి జమునే.

అతి చిన్న వయసులో సినిమారంగ ప్రవేశం చేసిన జమున పాత్రల విషయంలో ఒక ఒరవడి ఏర్పరుచుకున్న నటీమణి. అందమొక్కటే కాదు; నటనలోనూ, ముఖ్యంగా పొగరూ, పెంకితనం, ఆత్మాభిమానం, ఆవేశం ఉన్న పాత్రలకి పెట్టిన పేరుగా తనను తాను మలచుకుంది. అదే తన ప్రత్యేకతగా తీర్చిదిద్దుకుంది. ముఖ్యంగా పౌరాణిక చిత్రాల్లో సత్యభామ పేరు చెప్పగానే మదిలో మెదిలే రూపం జమునది.

సావిత్రి ప్రాభవం ఎంతో గొప్పగా వున్న సమయంలో తనవైపుకి ప్రేక్షకుల్ని తిప్పుకున్న నటీమణి.

నటనలో పెంకితనం, పొగరు, కాస్త అల్లరితనం ఇవన్నీ సునాయాసంగా ప్రదర్శించి మంచి పేరు తెచ్చుకుంది. మిస్సమ్మ సినిమాలో ఎస్వీ రంగారావు, రామారావు, నాగేశ్వర్రావు, రేలంగి, సావిత్రి వంటి హేమాహేమీల నటన మధ్య ఒక పెంకి, గారబమూ, అమాయకత్వమూ కలిబోసిన పాత్రలో తననీ గుర్తుంచుకునేలా నటించి మెప్పించింది.

మిస్సమ్మ తరువాత, *గుండమ్మ కథ*లోనూ అటువంటి పాత్రే. మూగమనసులోనూ అవే ఛాయలున్న గౌరి పాత్ర.

సావిత్రిలా మహా నటీమణి కాదు; కానీ తనకిచ్చిన పాత్రని చెడగొట్టకుండా తనవైపు ప్రేక్షకుణ్ణి తిప్పుకున్న నటీమణి.

*బంగారు పాప*, *దొంగరాముడు*, *చిరంజీవులూ* ఇవన్నీ జమునని ఒక మంచి నటిగా మలిచాయి. *బంగారు పాప*లో నిడివి తక్కువైనా మంచి పాత్ర. ఒకపక్క భానుమతి, మరోవైపు సావిత్రీల హవా నడుస్తున్న కాలంలో తన నటననీ మెరుగుపరుచుకుంటూ *చిరంజీవులు* సినిమాలో హీరోయిన్‌గా ఎదిగిన కాలం. నాసినిమాలో రామారావుతో పోటీపడి నటించిందామె. *చింతామణి*లో బిల్వమంగళుడి భార్యగా తనూ సాత్వికమైన పాత్రలు చేగలగలనని నిరూపించుకుంది.


అదేకోవలో సతీ అనసూయ సినిమాలో అనసూయ పాత్రలో అంజలీదేవి నటిస్తే, నర్మదగా తనూ గుర్తుండే నటన ప్రదర్శించింది.

చిత్రం ఏవిటంటే సరిగ్గా పాతికేళ్ల తరువాత, 1972లో అదే సతీ అనసూయ సినిమాలో అనసూయగా చేసింది.

కాస్త స్వాభిమానం ఎక్కువగా ప్రదర్శించడం వలన హీరోలతో గొడవలు వచ్చేవి. ఒక దరిలో రామారావు, నాగేశ్వర్రావు జమునతో నటించమని భీష్మించుకున్న కాలంలో తన త్రోవ తను వెతుక్కుంది. అప్పుడే వస్తున్న చిన్న హీరోలైన, హర్‌నాథ్, కృష్ణ, రామ్మోహన్ వంటివారి పక్కన నటించడానికేమాత్రమూ వెనుకాడలేదు. కొంత కాలానికి ఆ గొడవలు సద్దుమణిగాక మరలా పెద్ద హీరోలతో నటించడం మొదలయ్యింది.

మూగ మనసులు సినిమాలో గౌరి పాత్రలో ఒదిగిపోయింది. సావిత్రికంటే ఎక్కువ పేరు ఆ సినిమాలో నటనకి తెచ్చుకుంది.

పౌరాణిక సినిమాల వరకూ వస్తే సత్యభామగా తనదైన ముద్ర వేసి, ఇంకెవరు చేసినా జమునని దాటలేరని నిరూపించుకుంది. అవేకాదు, *పూల రంగడు*, *రాము*, *బందిపోటు దొంగలు*, *లేత మనసులు*- ఇలా ఎన్నో హిట్ చిత్రాలు చేసింది.





డెబ్బైల తరువాత వచ్చిన సినిమాల్లో సోలో క్యారక్టర్స్ చేసినవీ ఉన్నాయి. ముఖ్యంగా *పండంటి కాపురం*లో రాణీ మాలినీదేవి పాత్రలో మరొకర్ని ఊహించుకోవడం కష్టం. విధివంచితురాలిగా మంచి నటన ప్రదర్శించింది. అదే తీరులో వచ్చిన మరొక పాత్ర *కలక్టర్ జానకి*.

నటన వరకూ వస్తే ఆ కాలంలో వచ్చిన *బంగారు తల్లి* (హిందీలో నర్గీస్ నటించిన *మదర్ ఇండియా* సినిమా) సినిమాలో మంచి నటన ప్రదర్శించి, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు కూడా పొందింది. సావిత్రలాంటి అత్యద్భుత నటన ప్రదర్శించక పోయినా తన పాత్రని ఏమాత్రం తక్కువ చేసుకోకుండా నటించి మెప్పించేది. నటులన్నాక అన్ని పాత్రలూ చెయ్యాలన్న ధ్యేయంతో విభిన్న పాత్రలు చేసింది.


మూగమనసులు హిందీ రీమేక్ మిలన్ సినిమాలో గౌరి పాత్రకి ఫిలింఫేర్ అవార్డు గెలుచుకుంది. మూగమనసులు సినిమాలో మానూ మాకును కాను... పాటలో ఆమె అభినయించిన తీరు ప్రత్యేకం. పాటలో నిరాశా, నిస్పృహా, వేదనా, దుఃఖం ఇవన్నీ ప్రదర్శించడం అంత సులభం కాదు.

విజయచిత్ర సినిమా పత్రికలో, ఒక ఇంటర్వ్యూలో రామారావు కూడా సత్యభామ పాత్రని జమునలా ఎవరూ చెయ్యలేరని మెచ్చుకున్నారు

అప్పట్లో 1977 కాలంలో దివిసీమ ఉప్పెన వచ్చినప్పుడు బాధితుల కోసం రామారావు, నాగేశ్వరావు, సావిత్రి, మిగతా నటులతో కలిసి ప్రదర్శనలిచ్చి విరాళాలు సేకరించింది. ఆ దరిలోనే కుళాయి బాబు అనే ఒక నాటకానికి తానే దర్శకత్వం వహించి వివిధ నగరాల్లో ప్రదర్శనలు కూడా చేసారు. డెబ్బైల తరువాత వాణిశ్రీ హవా పెరగడంతో హీరోయిన్ పాత్రలు తగ్గినా నటనకి అవకాశం వున్న పాత్రలే ఎంచుకునేవారు. కైకేయి, ద్రౌపది వంటి పౌరాణిక పాత్రల్లోనూ మెప్పించింది.

ముఖ్యంగా వయసులో తన కంటే చిన్నవాళ్లైన హీరోలు కృష్ణ, శోభన్‌బాబు, హర్‌నాథ్‌లతో కూడా హీరోయిన్‌గా నటించడం విశేషం. హీరో కృష్ణతో మేనకోడలు, స్నేహం, గౌరి చిత్రాల్లో నటించింది. ఇవన్నీ హిట్ సినిమాలే. ముఖ్యంగా మేనకోడలు సినిమాలో తిరుమల మందిర సుందరా... పాట తలచుకోగానే జమున స్ఫురిస్తుంది.

తెలుగు సినిమారంగంలో జమున స్థానం ఆమెదే. ఒక సత్యభామ, ఒక కైక, ఒక మాలినీదేవి



పాత్రలు కేవలం తను మాత్రమే నటించి మెప్పించ గలను, వేరెవరు చేసినా తనకి పోటీ లేదన్నట్లే చాలా ఇంటర్వ్యూల్లో చెప్పారు.

తన తరువాతి తరం హీరోయిన్లు వచ్చినప్పుడు హుందాగానే తెరమరుగయ్యింది తప్ప, తన స్థాయిని ఏమాత్రమూ తగ్గించుకోలేదు.

తెలుగు సినిమా నటుల్లో ఒక సావిత్రి, ఒక అంజలి, ఒక జమున అన్నట్లే నటించింది; జీవించింది.


ముందు ముందు ఎవరైనా పౌరాణిక చిత్రాలు తీస్తే సత్యభామ పాత్ర పేరు చెప్పగానే తక్కున స్ఫురించేది జమునే.

అందులో జమునకి ఎవరూ సాటి లేరు.

హీరోల చుట్టూతా తిరిగే తెలుగు సినిమా రంగంలో హీరోయిన్ పాత్రలు వేసినా ఒక హీరోలా హుందాగా నిష్క్రమించిన ఆమె ఆత్మకు శాంతి.

హీరోల చుట్టూతా తిరిగే తెలుగు సినిమా రంగంలో హీరోయిన్ పాత్రలు వేసినా ఒక హీరోలా హుందాగా నిష్క్రమించిన ఆమె ఆత్మకు శాంతి.





## జమునకు పేరొచ్చిన కొన్ని సినిమా పాటలు

నీవుండే దాకొండ పై... -భాగ్యరేఖ

కనుపాప కరవైన కనులెందుకు... -చిరంజీవులు

బృందావన మనమందరిదీ... -మిస్సమ్మ

మాను మాకును కాను... -మూగమనసులు

పగలె వెన్నెలా జగమె ఊయల... -పూజాఫలం

ప్రేమయాత్రలకు బృందవనము... -గుండమ్మ కథ

మనసా కవ్వించకే నన్నిలా... -పండంటి కాపురం

మీరజాలగలడా నాయానతి... -శ్రీకృష్ణ తులాభారం

గౌరమ్మా నీ మొగుడెవరమ్మా... -మూగమనసులు

నన్ను దోచుకుందువటె వన్నెల దొరసాని... -గులేబకవళి కథ

అందాల ఓ చిలుకా... -తేనె మనసులు

చిగురులు వేసిన కలలన్నీ... -పూలరంగడు

నీలో విరిసిన అందాలన్నీ... -మనుషులు మట్టిబొమ్మలు

మళ్ళీ మళ్ళీ పాడాలి ఈ పాట... -మట్టిలో మాణిక్యం

ఎందుకీ సందెగాలి... -ఉండమ్మా బొట్టు పెడతా


మామిడికొమ్మ మళ్లీమళ్లీ పూయునులే... -రాము

ఏ శుభ సమయంలో... -మనసు మాంగల్యం

తిరుమల మందిర సుందరా... -మేనకోడలు

# ఏకో..... కొన్ని గుర్తొస్తున్నాయి 1



వంశీ ఆలాపన

చాలా సబబుగా అన్నారాయన. భారతీరాజాగారి ఇన్‌ఫ్లుయెన్స్ నామీద పడ్డమాట నిజమే. అదే విశ్వనాథ్ గారిది పడి ఉంటే గొప్ప డ్రామా చెయ్యడం అబ్బునేమో నాకు. భారతీరాజా డ్రామా తక్కువది కాదు మరి. అలా అబ్బిన ఆ డ్రామా జీవితకాలమంతా బతికించి ఉండునేమో నన్ను.

మర్నాడు పొద్దుట మేకప్ జయకృష్ణగారితోపాటు ఆ మహాలింగపురం మెయిన్ రోడ్‌లో మోర్నింగ్ వాక్ చేస్తుంటే మలయాళం ఆర్టిస్టు సీమా, ఆమె భర్తయిన డైరెక్టర్ ఐ.వి. శశి కార్లో వెళ్తా కనిపించేరు. వాళ్లనే చూస్తా తల ఈ పక్కకి తిప్పితే అయ్యప్ప గుళ్లోంచొస్తున్న ఫిమేల్ సింగర్ రవణగారు.

ఆవెకి నమస్కారం పెడితే తిరిగి, "నమస్కారం," అని, "మా ఇంటి వెనకున్న మీరుండే వీధిలోకి రెండు మూడుసార్లెళ్లానీమధ్య. మీరు కనపడ లేదు," అన్నారు.

నవ్వేసిన నేను, "మరీ కార్ల షెడ్లు ఎక్కువున్న మా వీధిలోకి పొద్దుటమాట్లు నాకోసం వచ్చే జనాలు ఇబ్బంది పడ్తున్నారని మా మకాం ఈ పక్కకి మార్పించేశారు మా ఏడిద నాగేశ్వర్రావుగారి భార్య జయలక్ష్మి గారు," అన్నాను.

"పక్కనంటే ఎక్కడా?"

"ఆర్టిస్టు రాజబాబుగారింటికి రెండో ఇల్లు," అన్నాను.

"బాగున్నారు గదా?" అంటా మమ్మల్ని దాటుకుంటూ వెళ్లిపోయేరా రవణ.

కొంచెం ముందుకి నడిచేక తెరిచిన వాళ్లింటి గేటు ముందు కారెక్కుతున్న రావుగోపాలరావుకి నమస్కారం పెట్టి నడుస్తుంటే ఎదురైన ఆ ఒంగిపోయున్న మనిషికి యాభై రూపాయలిచ్చిన జయకృష్ణ, "అతనెవరో తెల్సా మీకు?" అన్నారు.

"ఎరిగినట్టే అనిపిస్తుంది... ఆర్టిస్టాండీ?" అన్నాను.

ఔనన్నట్టు తలాడించినాయన, "అతన్దో స్టోరీ. వింటారా సర్దాగా?... సరే చెప్పేముందు నేనడిగిం దానికి సమాధానం చెప్పండి. ఆడి ముఖం ఎలా గుందీ?" అన్నారు.

"స్ఫోటకం మచ్చలున్నాయి గదా?" అన్నాను.

"ఔను. అవి లేకపోయినా కూడా బాగోడ్లేగానీ, చాలా అందగాడ్నని చాలా నమ్మకం అతనికి. పోస్ట్‌మేన్ లాంటి ఒక షాటు వేషం వేస్తా నాకు పరిచయ మయ్యేడు. రాజమండ్రి అవతల గండేపల్లి అంట అతనూరు. ఆ ఊళ్లో ఉన్న పెళ్లాం పిల్లల్ని అలాగే వదిలేసొచ్చిన ఈడి నమ్మకం ఏనాటికన్నా చాలా పెద్ద నటుడ్నయిపోతానని. ఇండస్ట్రీ అంతా కలతిరుగు తున్నాడు. నిన్న మొన్నట్నించి కాదు ముప్ఫయ్యేళ్ల నించి. ఇలాంటి జనాలు కోకొల్లలు ఈ ఫీల్డులో. యాక్టింగ్ కోసం తిరిగేవాళ్లు చాలా ఎక్కువనుకోండి. మిగతా డిపార్ట్‌మెంట్లలో కూడా ఉన్నారు, అంటుంటే వింటున్న నేను, 'డైరెక్షన్లో నేనూ...' అనుకుంటా నడుస్తున్నాను.

మొట్టమొదట్లో రామోజీరావుగారు అభిప్రాయ పడింది కర్రక్టే. ఈ ప్రేమించు పెళ్లాడు సినిమాలో సోలో హీరోగా అలా పాటలూ అయ్యీ పాడేసినా రాజేంద ప్రసాద్‌ని అంతగా ఆదరించలేదు జనం.

సినిమా ఒక మోస్తరుగా ఆడిందిగానీ, దాంతో పాటు రిలీజైన ప్రతిఘటన సినిమా మట్టుకు అలాంటి లాంటి హిట్టు కాదు.

❈

వేేం అద్దెకుంటున్న ఆ మహాలింగపురం అయ్యప్ప గుడి వీధిలోనే కొత్తగా కట్టిన అపార్ట్‌మెంట్స్ కిందున్న ఆ ఎడం పక్కదాంట్లో ఈ కొత్త సినిమా ఆఫీసు. హరితచిత్ర వాళ్ల బ్యానర్ పేరు.

రోజూ కారు దిగి ఆ ఆఫీసులోకెళ్తుంటే తెల్లబట్ట లేసుకున్న ఒక పెద్దాయన పేపరు చదువుకుంటానో, మొక్కలకి నీళ్లు పోస్తానో కనిపిస్తుంటే ఆ లోపలకొచ్చే వాళ్లంతా ఒంగి ఆయనకి నమస్కారాలు పెడ్తున్నారు.

ఇంతకీ ఎవరాయనా? అని ఆరాతీస్తే తెల్సింది తెలుగులో ఎన్టీఆర్ ఏఎన్నార్‌లాగ, తమిళంలో ఎమ్జీఆర్, శివాజీ గణేశన్‌లాగ, కన్నడంలో రాజ్ కుమార్‌లాగ, మలయాళంలో ఫేమస్ హీరో అయిన ప్రేమ్‌నజీర్. 'ఆయన హీరోగా ఎన్ని సినిమాలు చూసేనూ! ...అయ్యబాబోయ్!' అంటా కంగారు పడిపోయిన నేను ఆ మర్నాటినించీ భక్తితో నమస్కారం పెట్టడం మొదలెట్టేను.

ఆవేళ మధ్యాహ్నం ఒక తెల్లగడ్డం ముసలాయన ఇద్దరమ్మాయిల్ని తీసుకుని ఆఫీసుకొచ్చి, ఈ సినిమాకి ప్రొడక్షన్ సైడు బాగా ఇన్వాల్వ్ అవుతున్న నిర్మాత అమరేంద్రరెడ్డిగారి బంధువైన జగన్మోహనరెడ్డిగార్ని కలిసేడు. ఆయన పేరు శీలానంద్. గుంటూరులో జర్నలిస్టంట. తీసుకొచ్చిన ఆడోళ్లిద్దరూ ఆయన కూతుళ్లంట. గుంటూరులో క్లాసికల్ డ్యాన్సర్స్ చల్లా సిస్టర్స్ అన్న పేరుతో ఫేమస్ అంట. వాళ్లిద్దర్లో పెద్దమ్మాయి డ్యాన్స్ సైడు పనేమన్నా ఉంటే చేస్తదనీ, రెండో అమ్మాయిని యాక్టింగ్‌కనీ తీసుకొచ్చేడంట.

పెద్ద హైటు లేని ఆ పెద్దమ్మాయి ఏదో వుంది గానీ తెల్లగా నల్లచీర కట్టుకున్న రెండో అమ్మాయి మట్టుకు బాగుంది. ఆ మనిషి దగ్గరకెళ్లిన నేను, "మీ పేరేంటీ?" అన్నాను.

"జయలలిత," అంది.

"ఆల్రెడీ ఆ పేరుగల ఫేమస్ ఆవిడ ఉన్నారు గదా?"



"నా పేరు కూడా అదే," అందా జయలలిత.

ఈలోగా అక్కడికొచ్చిన జగన్మోహనరెడ్డిగారు, "వీళ్ల పోగ్రాం నేను చూశాను. బాగా చేస్తారు. మన సినిమాలో క్యారెక్టరేదన్నా ఉంటే చెప్పండి," అన్నారు.

"ఒక గ్లామర్ క్యారెక్టరుందిగానీ దానికి వై. విజయ ఫిక్సయిపోయింది. స్క్రిప్టు డైలాగు రాసే దశకొచ్చేసింది గాబట్టి ఇంక కొత్త క్యారెక్టరేం పుట్టదు," అన్నాను.

అక్కడున్న కాసేపట్లో ఆ ఇద్దరాడోళ్లు టీపాయ్ మీదన్న జ్యోతిచిత్ర, సితార తిరగేస్తుంటే ఆ పెద్దాయన శీలానంద్ కర్నాటిక్ సంగీతం గురించీ అదీ మంగళం పల్లి బాలమురళీకృష్ణగారి గురించెక్కువ మాటాడు తున్నారా జగన్మోహనరెడ్డిగారితో.

"మీకు సంగీతం తెల్సా?" అన్నాను.

"అబ్బే... అయితే, కచేరీలకి బాగా వెళ్తాను," అంటా లేస్తుంటే "వేషం మీ అమ్మాయికి లేదుగాని, మీరు వేస్తారా?" అన్నాను.

కంగారుపడిపోయినా మనిషి, "నేను ఆర్టిస్టుని గాదు. జర్నలిస్టుని," అన్నారు.

"ఏదైనా పర్లేదు నేను చేయించుకుంటానుగానీ, ఈ సినిమాలో దీక్షితులు అని ఒక నాట్యాచార్యుడి క్యారెక్టరుంది. అయితే, మీ తెల్లగెడ్డం తియ్యకూడదు. నా పర్పస్ అంతా అందులోనే ఉంది... అదీ కండిషను," అన్నాను.

చాలా అయోమయంలో పడిపోయినా శీలా నంద్‌గారికి ఏం మాటాడాలో తొయ్యడంలేదు. చాలా సేపలాగుండిపోయి రేపొస్తానంటా వెళ్లిపోయేడా కూతుళ్లతో పాటు.

*

సితార సినిమాపత్రికలో పనిచేసొచ్చిన కొంపెల్లి విశ్వంగారు స్క్రిప్టు రాస్తానంటే అప్పగించేను. కానీ టైము తీసుకుని చాలా కష్టపడి ఆయన రాసుకొచ్చిన దాన్ని ఒకటికి రెండుసార్లు చదువుతున్నాను. ఇంతే, ఒకళ్లకి నచ్చింది ఇంకొకళ్లకి నచ్చాలనేం లేదుగదా? ఆ విశ్వంగారెంతో శ్రమపడి రాసుకొచ్చింది నాకంతగా అనిపించకపోయే టప్పటికి అదే చెప్పేసేను.

"ఇంకోసారి ట్రై చెయ్యనా?" అన్నాడాయన.

"చెయ్యండిగానీ, మీకైన ట్యూనింగ్ ప్రకారం మళ్లీ రాసినా నాకు నచ్చుద్దనే నమ్మకం లేదు," అన్నాను.

అర్థమైపోయినాయన వెళ్లిపోయేడు.

ఏం చెయ్యాలా? అంటా తెగ ఆలోచిస్తూ వాళ్ల ఆఫీసుకీ, దగ్గర్లో వున్న మా ఇంటికీ కలతిరుగు తున్నాను. ఇలాంటప్పుడు పంచుకోడానికి బాపూగారికి రవణగార్లాంటి మనిషి నాకెవరూ లేరు. దాంతో, నాతో నేనే పంచుకుంటా ఏం చెయ్యాలో అర్థంగాని పరిస్థితిలో పడిపోయేను.

అలాగ తెగ కొట్టుకుంటున్న నాకు మొన్న నాలుగు సీన్లు రాసినందుకు అట్లూరి రామారావుగారు పన్నెండొందలిస్తే తీసుకున్న ఆ రచయిత తనికెళ్ల భరణిగారు గుర్తుకొచ్చేడు.

లేచెళ్లి రాళ్లపల్లిగారింటికి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసి నాయన, "ఏమిటి స్వామీ సంగతీ! పులిహోర చెయ్యనా?" అన్నారు.

"తర్వాత చేయించుకుంటాన్లేగానీ మొన్న హైదరాబాదు నించొచ్చిన మీ శిష్యుడు ఆ తనికెళ్ల భరణి ఉన్నాడా?" అన్నాను.

"ఉండక ఎక్కడికెళ్తాడూ? మా ఇంటినాన్చి కట్టించిన ఆ రేకుల షెడ్డు రూములో ఉన్నాడు. పడు కున్నాడేమో లేపి పంపనా మీ దగ్గరకీ?" అన్నారు.

"వెంటనే," అన్నాను.

నిజంగా వెంటనే వచ్చేసినా తనికెళ్ల భరణికి ఆ కొంపెల్ల విశ్వంగారు రాసిన స్క్రిప్టిచ్చి చదవమన్నాను. ఆఫీసులో కూర్చుని చదివేసినాయన తన అభిప్రాయం చెప్పేడు.

"సరే దీనికి మీరు వెర్షన్ రాయండి," అంటా నాకేం కావాలో వివరంగా చెప్పేను.

"నా రూమ్‌లో కూర్చుని రాసుకుని రావొచ్చా?" అన్నాడు.

"మీకెక్కడ బాగుంటే అక్కడ రాసుకోండి," అన్నాకా ఆ నీలంరంగు స్క్రిప్టు ఫైలు తీసుకునెళ్లి పోయేడతను.

ఇళయరాజాగారితోపాటు మధురై వెళ్లి కంపోజ్ చేసుకొచ్చిన ట్యూన్స్ క్యాసెట్ వింటా రికార్డింగ్ డేట్స్ కోసం ఆ కళ్యాణం చుట్టూ తిరుగుతా, విజయాగార్డెన్స్ కొత్త థియేటర్ ముందున్న ఆ రూమ్‌లో రాసు కుంటున్న వేటూరి సుందరరామ్మూర్తిగార్ని కలి సొస్తున్నాను.

ఈపక్క ఆఫీసులో మిగతా క్యారెక్టర్లకి ఆర్టిస్టుల్ని ఫైనలైజ్ చేసే పన్లో ఉంటే పొద్దున్నుంచి పొద్దోయే దాకా ఆఫీసుకొచ్చి కూర్చునే ఆ మల్లిఖార్జునరావు కనపడతానే ఉన్నాడు.

ఈలోగా మొన్న సితారకీ, అన్వేషణకీ పనిచేసిన శుభలేఖ సుధాకర్, ఏడిద నాగేశ్వరరావుగారి రెండో అబ్బాయి రాంబాబూ (శ్రీరామ్) వచ్చెళ్తున్నారు. మొన్న వాళ్లమ్మాయిల్ని తీసుకొచ్చిన గుంటూరు తెల్ల గెడ్డ పాయన కూడా వచ్చి ఆ దీక్షితులు వేషం నేను చేస్తా నంటన్నాడు.

వీళ్లందరి గురించీ ఆలోచిస్తుంటే ఈ సినిమాలో క్లాసికల్ డ్యాన్సరైన ఆ కథానాయిక ఉష క్యారెక్టర్‌కి భానుప్రియ సరే, మరి హీరో శివుడి వేషానికీ?


తమిళంలో అన్నీ మ్యూజికల్ సినిమాలు చేస్తున్న ఆ కోకిల మోహనెలాగుంటాడూ?

మంచి ఆలోచనే. బానే వుంటాడు. ప్రొడ్యూసర్ గారికి కబురు చేసేను. పెద్దాయన జగన్మోహనరావు గారితో పాటొచ్చిన నిర్మాత అమరేంద్రరెడ్డిగారికి చెప్పిన వెంటనే, "బాగుంటాడు," అన్నారు. ఆ జగన్మోహన రెడ్డిగారైతే మరీ అన్నారు.

"ఎందుకు బాగుంటాడు?" అన్నాను.

"తమిళ్ డబ్బింగ్ రైట్స్‌కి బాగా అమ్మొచ్చుగదా? అందుకూ," అన్నారు.

"బానే ఆలోచిస్తున్నారు మీరు," అంటుండగా వచ్చిన హీరోయిన్ పర్సనల్ కాస్ట్యూమర్ బాబు, "ఆ



క్యారెక్టర్‌కి కాటన్ చీరలన్నారంట, కాటనంటే ఎలాం టివి తీసుకోవాలి సార్?" అన్నాడు.

"నోటితో చెప్పడం కష్టం. రేపట్నుంచో రెండు రోజులపాటు నేనూ తిరుగుతాను నీతోపాటు," అనేసి ఆ మర్నాడు బయల్దేరేను.

అడయార్ శాస్త్రి నగర్లో ఉన్న ఆ కో-ఆప్టెక్స్ హ్యాండ్లూమ్ షాపులోకెళ్లిన మమ్మల్ని చూసినా కొట్టోళ్లకి సినిమావోళ్లమని అర్థమైపోడంతో రకరకాల చీరలు కౌంటర్ మీద పారేసి లైట్లేసేరు. ఆ చీరల్ని చూస్తున్న నా కళ్లు జిగేల్మంటున్నాయి.

చిన్న చిన్న నల్లగళ్లు కింద పెద్ద బ్రౌన్ బోర్డరు, వైలెట్ కలర్ లెమనెల్లో జాకెట్, పచ్చటిగళ్లు నెమలి కంఠం రంగు బోర్డర్, చిలకాకుపచ్చ వెడల్పాటి మెజంతా బోర్డర్. ఇలా ఒకటికాదు రెండుగాదు బోల్డు.

వాటిలో కొన్ని ఏరి, 'క్రోమ్ ఎల్లో, నల్ల అంచు కాటన్ చీర,' అడిగితే లేదన్నారు.

ఆళ్వార్‌పేట సీతమ్మాళ్ కాలనీలో ఉన్న ఆ చెట్టినాడ్ హ్యాండ్లూమ్స్ కెళితే లెమన్ ఎల్లో మిక్స్‌డ్ గ్రే ఆరెంజ్ బోర్డర్, చిన్న చిన్న నలుపు పచ్చగళ్లు ఎర్ర బోర్డరు, చీర మొత్తం సగం నలుపు, సగం తెలుపు మధ్యలో అడ్డ చారలు...

వాటిలో కొన్ని ఏరి, 'క్రోమ్ ఎల్లో, నల్ల అంచు చీర,' అడిగితే లేదన్నారు.

అక్కడ్నించి అన్నాసాలై సరే, పాండీ బజారూ, బెసెంట్ నగర్ ఇలా రకరకాల ఏరియాల్లో ఉన్న హ్యాండ్లూమ్ షాపున్నీ కల తిరిగేసిన మేం మర్నాడు కాంచీపురం బయల్దేరేం.

ముందు సీట్లో కూర్చున్న ఆ కాస్ట్యూమర్ బాబు తల వెనక్కి తిప్పి, "కంచి, పట్టుచీరలకి ఫేమస్‌కదా... మీరడుగుతున్న హ్యాండ్లూమ్ చీరలు దొరకుతా యంటారా?" అన్నాడు.

"ట్రై చేద్దాం. దొరక్కపోతే తిరిగొచ్చేటప్పుడు నాలుగు కథలు పట్టుకొద్దాం," అన్నాను.

అర్థంగాని ఆ టైలర్ అదోలా పెట్టేడు ముఖం.

నవ్వేసిన నేను, "మనం కథ చెప్పుకున్నాక చివర్లో అది కంచికి వెళ్లిపోద్ది అంటారు గదా? ఇప్పుడు మనం వెళ్లేది ఆ కంచికేగదా?" అన్నాను.

అర్థంగాని అతను, 'ఏంటో ఈడు?' అనుకున్నా డేమో నాతో ఇంకేం మాటాడకుండా ముందుకి చూస్తున్నాడు.

ఆ కంచెళ్లేకా కనిపించిన హ్యాండ్లూమ్ షాప్స్‌లో నచ్చిన చీరలు కొంటా, 'క్రోమ్ ఎల్లో బ్లాక్ బోర్డర్ కాటన్ చీర,' అడిగితే, 'ఉంది రండి,' అన్నోడొక్కడూ కనపడ్లేదు.

పొద్దుపోయింది. ఆ చిక్కటి చీకట్లో తిరిగి మద్రాసు బయల్దేరింది మా కారు. చాలా తక్కువ మాటాడే ఆ టైలర్ బాబు, "మొత్తానికి చాలా మంచి చీరలు దొరికినియ్యి సార్," అన్నాడు.

"అవును. నా సినిమాల్లో హీరోయిన్‌కి కాటన్ చీరలు కట్టడం ఇదే మొదటిసారి," అన్నాను.

"అవును. చూస్తున్నాను గదాండీ!" అన్నతను ఆ తర్వాతింకేం మాటాడలేదు.

ఏసీ ఆపమని డ్రైవర్‌కి చెప్పి గ్లాసు కొంచెం దించే టప్పటికి చల్లటి గాలి జుయ్ఁమంటూ లోపలికొచ్చే స్తుంది. దాన్ని లోపలికి పీల్చడం నావల్ల కావడంలేదు. అయినా తట్టుకుంటా ఆ చీకట్లోకి చూస్తున్న నాకు ఈ చల్లటిగాలిలో చీకటెంత బాగుంటుందీ అనిపిం చింది. ఎందుకో చెప్పలేనుగానీ చీకటి రంగు చాలా బాగుంటుంది నాకు.

ఔను... చీకటిరంగు అందరికీ కనిపిస్తుంది గుడ్డివాళ్లతో సైతం.

*

ప్రతి చిన్నదానికీ తెగ కంగారుపడిపోతా నానా రభసా చేసేసే నేను, ఆవేళ మధ్యాహ్నం జరిగిందానికి చాలా అల్లరి చేసెయ్యాలి.


కానీ, అదంతా మనసులోనే దాచేసుకుని జరిగింది మట్టుకి పొడిగా చెప్పడానికి ఇళయరాజాగారి కొత్తింటి కెళ్తున్నాను.

'ఇప్పుడా రాజాగారు వాళ్లింట్లో ఏం చేస్తూ ఉండొచ్చు?'



# కలిసే ప్రతి సంధ్యలో... కలిగే పులకింతలో...

text, design: సత్యసుందరమ్



'వాళ్లింటి ఆ పెద్ద హాల్లో అటూ ఇటూ పచార్లు చేస్తా ఉండొచ్చు,' అనుకుంటా అదే దృశ్యం ఊహించుకుంటున్న నాకు కొన్నాళ్ల క్రితం వాళ్ల గృహ ప్రవేశం నాడు జరిగింది గుర్తుకొస్తుంది.

పొద్దుటైతే వచ్చిన చాలామంది పెద్ద పెద్దోళ్లతో నిండిపోయిన ఆ కొత్తింటికెళ్లి ఆయన్ని పలకరించడం కంటే సాయంత్రం వెళదాం అనుకుని అలాగే వెళ్లేను.

చూస్తే-

ఏ ఫర్నీచరూ లేని ఆ హాల్లో అటూ ఇటూ పచార్లు చేస్తా కనిపించేరు రాజాగారు.

లోపలికొచ్చి చూసిన నాకు ఆ హాల్లో చిన్న స్టూలు కూడా లేదు. ఆయన్ని అడిగితే, "ఇంటీరియర్ డెకరేటర్స్ బెంగుళూరు వాళ్లు. ఇవాళో రేపో వస్తుంది మొత్తం ఫర్నిచర్," అన్నారు.

వెంటనే కారెక్కిన నేను ఎడ్వార్డ్ ఇలియట్స్ రోడ్లో ఉన్న ఆ ఏంటిక్ ఫర్నిచర్ షాపుకెళ్తే గమ్మత్తైన ఒక ఛెయిర్ కనిపించింది.

రెండంటే రెండే చెక్క ముక్కలు. ఒకదాని పొడుగాటిగాడిలో రెండోది దూరిస్తే కుర్చీ ఐపోతుంది.

'భలేగుందే!!!' అనుకుంటా రేటు అడిగితే చాలా ఎక్కువ చెప్పేరు.

'సరే,' అనేసి దాన్ని కొనుక్కునొచ్చి నిలబడున్న ఆయనముందే చెక్కగాడిలోకి రెండో చెక్కని దూర్చానో లేదో కుర్చీ అయిపోడం చూసి, "అరె!!!" అన్నారు.

"కూర్చోండి దీంట్లో," అంటే నవ్వుతా కూర్చుని, "ఇది నీ గిఫ్టా?" అన్నారు.

అదే తల్చుకుంటా నార్త్ ఉస్మాన్ రోడ్డు దాటి ఎడంపక్కకి తిరిగిన కారు వాళ్లింటి ముందాగింది.

లోపలికెళ్లి చూస్తే నేను ఊహించుకున్నట్టే హాల్లో పచార్లు చేస్తా కనిపించేరు.

ఆయన ముందుకెళ్లి నిలబడ్డ నేను, "వేటూరి గారి గురించి ఒక విషయం చెపుదామని వచ్చేను," అన్నాను.

"చెప్పు?" అన్నారు.

"ఇప్పుడు నేను అరకులోయలో తియ్యబోతున్న ఆలాపన సినిమాకి రెండు పాటలు రాసి ఆపేసి నాయన ఒక మాటన్నారు," అన్నాను.

"ఏమన్నారు?" అన్నారు రాజాగారు.

"ఇక నాకు ఆయన పాటలు రాయరంట. ఆ ముక్క గట్టిగా చెప్పేసి కారెక్కెళ్లి పోయారిందాక."

"ఎందుకలాగన్నారు? నీతో ఏమైనా గొడవైందా?" అన్నారు రాజాగారు.

"లేదు."

"మరి?"

"అంత బిజీ ఆయన. అసలా చక్రవర్తిగారు వాళ్ల కాంపౌండు దాటి బయటికెళ్లనియ్యడంలేదాయన్ని. అన్ని పాటలు అక్కడ. దాంతో నాలాంటి తక్కినోళ్లదగ్గకి ఆయనిలా చెప్పాల్సొస్తుంది."

"మీ తెలుగులో ఇంకా ఎవరెవరున్నారో నాకు తెలీదే! మరేం చేద్దామనుకుంటున్నావ్?" అన్నారు.

"హైదరాబాదునించి సి. నారాయణరెడ్డిగార్ని పిలిపించనా?"

"ఆయన నాకూ తెలుసు, పిలిపించు," అని రాజాగారన్నాక ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ శాస్త్రిగార్ని పిల్చి చెప్పేను.

"సరే," అంటా అతనెళ్తుంటే, "మద్రాసులో ఏ హోటల్లో దిగుతారాయన?" అన్నాను.

"మాంబళం బస్టాండు ఎదురుగా ఉన్న సుధార," అన్నాడా శాస్త్రి.

"ఔను. ఆ హోటల్లో సినారెగారు పాటలు రాసిన కథలు చాలా చెప్తుంటారెనకటివాళ్లు."

మర్నాడు ఫ్లైట్లో దిగినాయన "ఆ సుధారా హోటలు పూర్వం అంత బాగా లేదంట... పామ్‌గ్రోవ్ బుక్‌చెయ్యండి," అనేసి ప్రతిరోజు పొద్దుట వాకింగ్ లోనూ ఒక్కో పాట రాసేస్తా రికార్డు అవుతున్న పాటలు వింటా... "బాలసుబ్రహ్మణ్యం అన్నట్టు ఇళయరాజా ఈ ప్రపంచంలో ఎనిమిదో వింతే! ఒక్క స్వరం కూడా వృధా చెయ్యని నిత్యకృషీవలుడు. అయితే ఇళయ రాజా మ్యూజిక్‌లో ఇన్ని పాటలు రాస్తున్నానా నేను?" అంటా తెగ సంబరపడిపోతున్నారా సినారెగారు.

డైలాగ్ వర్షన్ వినిపించిన తనికెళ్ల భరణిని, "మాతోపాటు ఈ షూటింగ్ లొకేషనైన అరకువేలీ రావాలి. మీ గురువు రాళ్లపల్లి మనతోనే ఉంటారు కాబట్టి ఖాళీ టైముల్లో కథ గురించి మాటాడుకుంటా హాయిగా తిరగొచ్చా లోయల్లో," అన్నాను.

"సరే," అంటా నవ్వినా భరణి గొంతు కొంచెం తగ్గించి, "మిమ్మల్నొకటి అడగాలనుకుంటున్నాను," అన్నాడు.

"ఏంటీ... డబ్బులా?... వాళ్ల బడ్జెట్టు ప్రకారం ఇస్తారు ప్రొడ్యూసర్లు," అన్నాను.





ఇళయరాజా ఒక్క స్వరం కూడా వృథా చెయ్యని నిత్యకృషీవలుడు...

"అది కాదు... డైలాగ్ రైటర్‌గా నా పేరు వెయ్యండి," అంటా ఆ భరణి నవ్వుతుంటే, "మొన్న సినిమాకంటే చివర్లో ఏదో నాలుగు కామెడీ సీన్లు రాసి హెల్ప్ చేసేరు. ఘోస్ట్ వర్క్ చేయించుకోడానికి నేను చాలా రివర్సు. అయితే, భరణిగారూ! ఈ సీరియస్ కథని డిస్టర్బ్ చెయ్యనంతవరకూ మీ కామెడీతో నింపెయ్యొచ్చు," అన్నాను.

"అలాగే సార్. నా కృషి నేను చేస్తాను," అన్నాడా తనికెళ్ల భరణిగారు.

*ఐపోలేదింకా...*

FIA HOME FOODS ™®

we love food



It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own reci-pes to bring back those nostalgic flavours to you.

Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savou-ries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!



Foodies In Andhra #Luv Fia


TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com

కథ

# మిస్ట్

* యండమూరి వీరేంద్రనాథ్



భానుమూర్తికి ఆ సంవత్సరాంతపు ఇంక్రిమెంట్ వచ్చి బేసిక్ ఇంకో ఇరవై అయిదు రూపాయలు పెరిగినప్పుడు యింతకు ముందు కన్నా సంతోషించాడు. ఈ పెరుగుదలతో అతడికి రైల్లో ఫస్ట్ క్లాస్లో వెళ్లే అర్హత లభిస్తుంది.

ఇంక్రిమెంట్ ఆర్డర్ చేతికి రాగానే అతడు చేసిన పని- ఫైల్సన్నీ వెతికి, బైట ఊరు వెళ్లాల్సిన పనిని వెతికి పట్టుకోవటం. అదృష్టవశాత్తూ కలకత్తాలో అటువంటి పని వున్నట్టు కనబడింది. వెంటనే ఆఫీసర్కి నోట్ పెట్టాడు. ఏ మూడ్లో వున్నాడోగానీ ఆఫీసర్ 'ఎస్' అన్నాడు. ఆరోజు సాయంత్రమే అతడు స్టేషన్కి వెళ్లేడు. లీవిగా, 'సమశీతోష్ణ మరియు మొదటి తరగతి రిజర్వేషన్లు' వ్రాసి వున్న విండో దగ్గరకు నడిచేడు. అతడు అంతకుముందు చాలాసార్లు పొడవాటి క్యూల్లో నిలబడి మూడో తరగతి టిక్కెట్లు కొన్నాడు. అలా నిలబడి వున్నప్పుడు అతడి దృష్టి మొదటి తరగతి కౌంటర్మీద పడేది. చకచకా నడుచుకుంటూ వచ్చి, టిక్కెట్ కొనుక్కుని అదే స్పీడ్లో వెళ్లిపోయే హుషారైన బెల్బాటమ్ అమ్మాయిలను కళ్లప్పగించి చూసేవాడు.

కానీ ఇప్పటి పరిస్థితి వేరు.

తను టికెట్ తీసుకోవాల్సిన కిటికీ దగ్గరకు నడుస్తూ- క్రింది తరగతి బుకింగ్ దగ్గర వరుసలో నిలబడ్డ జనం వైపు జాలిగా చూసేడు.

తనున్న 'క్యూ'లో కూడా కొంతమంది తన లాగానూ, కొంతమంది తనకన్నా హీనంగానూ వున్నట్టు గమనించి కొద్దిగా ఆశ్చర్యపోయేడు.

ఫస్టుక్లాసులో ప్రయాణం చేసే బిజినెస్ మాగ్నెట్లు తమ గుమస్తాలనీ, ఆఫీసర్లు తమ నౌకర్లనీ పంపి టిక్కెట్లు తెప్పించుకుంటారనీ జ్ఞాపకం వచ్చింది. పది నిముషాలు నిలబడి బుకింగ్ దగ్గరకి చేరుకొన్నాడు.

రిజర్వేషన్ కాగితమూ, రెండు వంద రూపాయల నోట్లు లోపలికి పెట్టాడు. రాక్లోంచి టిక్కెట్టు అందుకోబోతూ, స్లిప్లో వున్న తారీఖుచూసి, కౌంటర్లో క్లర్కు ముఖం చిట్లించేడు. కాగితాన్ని యివతలికి పడేస్తూ, "బైట బోర్డులో వ్రాసి వుంది కదండీ- బర్తులు ఏవీ ఖాళీలేవని, ఊరికే మా టైమ్ వేస్టు చేస్తా రెందుకు?" అన్నాడు విసుక్కొంటున్నట్లు.

భానుమూర్తికి క్షణంపాటు గుండె ఆగిపోయింది. తనకి జరిగిన అవమానం కన్నా- తను ఫస్టు క్లాసులో ప్రయాణం చేయబోవటం లేదనే నిజం అతడిని ఎక్కువ బాధపెట్టింది. ప్రోగ్రాం ఫిక్స్ అయిపోయింది కాబట్టి వెళ్లక తప్పదన్న బాధ. ఆ బాధలోనే అతడు వెయిటింగ్ లిస్టు విషయం కూడా మరచి నిరాశగా వెనుదిరిగేడు.

కలకత్తాలో తమ బ్రాంచికి వెళ్లగానే అతడు అడిగిన మొదటి ప్రశ్న, "నా ఫస్టు క్లాసు టికెట్ బుక్ అయిందా?" అని.

అయిందని వాళ్లు చెప్పగానే తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. ఆ ఊళ్లో అతని పని, అనుకున్న టైమ్కే పూర్తయింది.

ఆరోజు సాయంత్రమే అతని ప్రయాణం.

వెళ్లబోయే ముందు బ్రాంచి మేనేజర్ని కలుసుకోవటానికి ఆయన ఛాంబర్లోకి వెళ్లేడు.

ఎయిర్ కండిషన్డ్ రూములో మెత్తటి తివాసీ మీద నడుస్తూ వుంటే హుందా దానంతటదే వస్తుంది. లీవిగా వెళ్లి యెదుటి కుర్చీలో కూర్చొన్నాడు. నిజానికి బ్రాంచి మేనేజర్ కేడర్ చాలా పెద్దది. అయినా హెడ్



*వృత్తిరీత్యా ఛార్టెడ్ అకౌంట్ అయిన యండమూరి వీరేంద్రనాథ్ కథలు, నాటికలు, నాటకాలు, నవలలతో పాటు అనేక వ్యక్తిత్వ వికాస పుస్తకాలు రచించారు. వీరి 15 నవలలు సినిమాలుగా వచ్చాయి. ఇవేకాక ఇతర సినిమాలకు కూడా రచయితగా, దర్శకుడిగా పనిచేసారు. 1982లో వీరి రఘుపతి రాఘవ రాజారాం నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి అవార్డు లభించింది.*

ఆఫీసు నుంచి వచ్చిన వాళ్లని బ్రాంచి వాళ్లు గౌరవంగా చూస్తారు.

కొద్దిసేపు హెడ్ ఆఫీసు విషయాలు మాట్లాడి, "ఎప్పుడు వెళుతున్నారు మీరు?" అని అడిగేడు మేనేజర్.

"ఈ సాయంత్రమే- కోరమాండల్ ఎక్స్‌ప్రెస్," జవాబిచ్చాడు భానుమూర్తి.

"రెండే హాల్టులు కదా. భువనేశ్వర్, వాల్తేర్. చాలా కంఫర్టబుల్ జర్నీ," అన్నాడు మేనేజర్.


"ఎన్ని హాల్టులయితేనేం. ఫస్టు క్లాసే కదా?" క్యాజువల్‌గా అన్నట్టు అన్నాడు భానుమూర్తి

"రెండో నాలుగో యిస్తే బెడ్ రోల్స్ ఇస్తారు తీసుకోండి-"

తలూపేడు భానుమూర్తి. నిజానికి అతనికి బెడ్ రోల్స్ అంటే ఏమిటో తెలీదు. కానీ ఒక అంతస్థు నుంచి పై అంతస్థుకి పెరిగేటప్పుడు ఇలాటి చిన్న చిన్న ఆత్మవంచనలు తప్పవు.

అయితే పై అంతస్థులోని వ్యక్తుల్లో మెలగవలసి వచ్చేటప్పుడు తనకీ ఆ స్థాయి కొత్తది కాదని నిరూపించుకోవటం కోసం ప్రవర్తించే ప్రవర్తన ఒకసారి చాలా ఇరకాటంలో పెడుతూ వుంటుంది.

భానుమూర్తికి ఆరోజు అలాటి పరిస్థితి ఏర్పడింది.




ఆరోజు డిన్నర్‌కి ఆహ్వానించేడు మేనేజర్. "ఆరింటికి ట్రైన్ కదా- కొద్దిగా తింటే వాల్తేర్‌లో బ్రేక్ ఫాస్టు తీసుకోవచ్చు."

భానుమూర్తి కొద్దిగా మొహమాటపడ్డా వెంటనే ఒప్పుకున్నాడు. మేనేజరు కారులో 'బ్లూ ఫాక్స్' రెస్టారెంటికి తీసుకెళ్లాడు.

భానుమూర్తి మనసు అదోలా వుంది. అది పూర్తిగా ఆనందమూ కాదు... గర్వమూ కాదు. ఏదో పెరిగిపోయిన పరిస్థితి. అప్పర్ సర్కిల్స్ మొదటిసారి మెలుగుతున్న ఫీలింగ్ అతనిలో తెలియని ఉద్వేగాన్ని కలిగిస్తోంది. అదేమీ కొత్తకాదు అన్నట్టు వుండటానికి మొహాన్ని సీరియస్‌గా పెట్టి మేనేజర్‌తో పాటు వెళ్లి కూర్చొన్నాడు.

టేబిల్ మీద ఉన్న 'మెనూ' తీసుకొని చూస్తూ, "ఏం తీసుకుంటారు?" అని అడిగేడు మేనేజర్.

భానుమూర్తి మాట్లాడలేదు. నిజానికి అక్కడ ఏం దొరుకుతాయో అతడికి తెలీదు.

ఇంతలో మేనేజర్ అతడికి మెనూ కార్డు అందిస్తూ, "మీకేం కావాలో చెప్పండి," అన్నాడు.

భానుమూర్తి కార్డు చూసేడు.

మిక్స్ నూడుల్స్, సాఫ్ట్ నూడుల్స్, చికెన్ టిక్కా వగైరా, కార్డు ఇచ్చేస్తూ, "ఇక్కడేం బావుంటాయో మీరే ఆర్డర్ ఇవ్వండి," అన్నాడు. ఇంతలో బేరర్ వచ్చేడు.

మేనేజర్ చకచకా తనకి కావల్సినవి ఆర్డర్ ఇచ్చి భానుమూర్తి వైపు తిరిగేడు. ఇక ఇతడికి తప్పలేదు. మెనూ మళ్లీ చేతిలోకి తీసుకొన్నాడు. అతడికి తెలిసింది అందులో 'చికెన్' అన్న పదం ఒక్కటే.

"చికెన్ టిక్కా," అన్నాడు కార్డు పడేస్తూ.

"అంతేనా?" అడిగాడు మేనేజర్.

ఇంకేమనాలో తెలీక, "అంతే," అన్నాడు.

"ఇంకేమన్నా తీసుకోండీ?"

భానుమూర్తి ఇంతవరకూ వచ్చేక వెనక్కి వెళ్ల దల్చుకోలేదు.

''ఇంకేమొద్దు, ట్రైన్ జర్నీలో ఎక్కువ తినను,'' అన్నాడు తన మాటమీద నిలబడుతూ.

ఇంతలో బేరర్ ట్రేలో పదార్థాలు తెచ్చేడు.

భానుమూర్తి ముందు పెట్టిన పేట్‌లో మూడు నాలుగు చిన్న పకోడీల్లాంటివి పుల్లలు గుచ్చి వున్నాయి. దాంతోనే ఆరోజు రాత్రికి అతడు సరి పెట్టుకోవలసి వచ్చింది.

కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో నైట్ డిన్నర్ సర్వ్ చేస్తారని అతనికి తెలీదు.

*

అయిదూ నలభై అయిదుకల్లా భానుమూర్తి స్టేషన్ చేరుకున్నాడు. అతడికి మనసంతా టెన్షన్‌గా ఉంది. అతడెప్పుడూ ఫస్టు క్లాసులో ఎక్కలేదు.

అసలు లోపల ఎలా వుంటుందో చూడలేదు కూడా.

చంద్రమండలం మీద దిగబోతున్నప్పుడు ఆర్మ్ స్ట్రాంగ్ మనసులో ఉద్వేగంలాంటి టెన్షన్ అతడి లోనూ పేరుకుపోయింది.

వరసగా చూసుకుంటూ వెళ్తుండగా ఒక కంపార్టుమెంట్ ముందున్న లిస్టులో తన పేరుంది.

కానీ ఏ సీటు...?

చాలాసేపు అక్కడే నిలబడి లిస్టుని పూర్తిగా అందరి పేర్లతో సహా చదివేడు. టిక్కెట్ తీసి నెంబరు పరీక్షించి సంతృప్తిపడ్డాడు. కానీ సీటు తెలియటం లేదు.

అంతలో అతని పక్కగా ఎవరో 'ఏ-టూ' అను కొంటూ లోపలికి వెళ్లిపోయేడు. దాంతో అతడికి అర్థమై తన పేరు ముందు చూసుకున్నాడు. అతనిది 'ఇ-త్రి.' సూట్‌కేస్ పట్టుకొని లోపలికి నడిచేడు. చిన్న కారిడారూ, వరసగా క్యాబిన్సూ ఉన్నాయి. అందులో ఏది 'ఇ' క్యాబినో తెలీటంలేదు.

'ఇ' అంటే అయిదోది అయి వుండాలి. కానీ అట్నుంచా-ఇట్నుంచా? అతడి విషమ పరిస్థితిని ఇంకా ఎక్కువసేపు ఉంచడం ఇష్టంలేనట్లు దేముడు అంతకుముందు 'ఏ-టూ' అన్న వ్యక్తిని పంపించేడు.

అట్నుంచి అయిదో క్యాబిన్‌లోకి వెళ్లబో తూండగా తలమీద పెద్ద అక్షరం 'ఇ' కనబడింది.

పైకి చూడాలనే ఆలోచన అప్పటివరకూ రానం దుకు తనని తిట్టుకొన్నాడు. లోపల అతడి బర్త్‌ని సులభంగానే గుర్తుపట్టేడు. సూట్‌కేస్ కాళ్ల క్రింద పెట్టి, తీరిగ్గా కూర్చొని కంపార్‌మెంట్‌ని పరిశీలించేడు.

రెండు బెర్త్‌కి మధ్య అద్దం వుంది. డైనింగ్ ప్లేట్ ఉంది. సీట్లు మెత్తగా ఉన్నాయి. బ్యాక్ రెస్టుకి అనుకొంటే హాయిగా ఉంది. డెకోలామ్ ప్లేట్ల మీద లైట్ల కాంతి అందంగా మెరుస్తోంది. అతని పరిశీలన ఇంకా సాగేదే కానీ అంతలోనే ఆ క్యాబిన్‌లోకి ఇంకో ప్రయాణీకుడు వచ్చేడు.

నల్లటి ప్యాంటీమీద తెల్లటి చొక్కా ఇన్‌షర్ట్ చేసుకున్నాడు. బ్లూ టై కట్టుకొన్నాడు. రిమ్‌లెస్ కళ్ల జోడు పెట్టుకున్నాడు. తల కొద్దిగా నెరిసి వుంది. స్మార్ట్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లా ఉన్నాడు.

ఇంతలో బైట కారిడార్‌లో కలకలం వినిపిం చింది.

పోర్టర్ బెడ్డింగ్ తీసుకొచ్చి పెట్టి వెళ్లిపోయాడు.

వెనుకే నిలబెట్టిన బెడ్డింగులా ఉన్నాయన వచ్చాడు. అతనితోపాటు పదిమంది... పూల దండలు... గొడవ... నమస్కారాలు... మాజీ మినిష్టరు గారట. భానుమూర్తికి ఊపిరాడలేదు. ఎలాగో దారి చేసుకొని బయటకొచ్చేడు. ప్లాట్‌ఫామ్ రష్‌గా ఉంది. చక్రాల బండిమీద పుస్తకాలు వాడొచ్చేడు.

ఏం కొందామా అన్న ఆలోచన... తెలుగు పుస్తకాలు కూడా ఉన్నాయి. క్షణం ఆలోచించి ఇలస్ట్రేటెడ్ వీక్లీ కొన్నాడు.

ఇంతలో గార్డు విజిల్ వినబడింది.

పది రూపాయల నోటు తీసి పుస్తకాలు వాడి కిచ్చాడు.

వాడు విసుగ్గా, ''చిల్లర లేదా?'' అన్నాడు హిందీలో.

లేదన్నాడు భానుమూర్తి.

వాడు విసుక్కుంటూ నాలుగు అర్ధరూపాయి

కాసులు, ఆరు పావలాలు, మిగతావి పది పైసలు బిళ్లలూ కుప్పగా అతడి చేతిలో పోసేడు.

అవో చేత్తోనూ, వీక్లీ ఒక చేతిలోనూ పట్టుకొని కదులుతున్న ట్రైన్ ఎక్కేడు భానుమూర్తి.

అతడు తన క్యాబిన్‌లోకి వచ్చేసరికి మూడో ప్రయాణికుడు కూడా వచ్చేడు.

అతడో యువకుడు. వెనుకనుంచి ఆడదానిలా, ముందునుంచి మధ్యస్తంగా ఉన్నాడు. చూయింగ్ గమ్ నవుల్తూ కాలుమీద కాలేసుకుని ఆడిస్తూ ఉన్నాడు. నల్లటి పాయింటెడ్ షూ మీద లైట్ల కాంతి మెరుస్తోంది. ఫస్టుక్లాస్ కంపార్టుమెంట్‌లోనే పుట్టినట్లు క్యాజువల్‌గా వున్నాడు.

భానుమూర్తికి ఒక్కసారిగా భరించలేని నిస్సత్తువ ఆవరించింది. అయిదుగురు ఆఫీసర్ల మధ్యకు వెళ్లి ఫైల్ అందించవలసిన ఎల్డీసీ పరిస్థితిలా వుంది. మామూలుగా వుండటానికి ప్రయత్నం చేస్తున్నాడు.

మాజీ మినిస్టర్‌గారూ, బిజినెస్ మాగ్నెట్‌లా వున్నాయనా బెంగాలీలో ఏదో మాట్లాడుకుంటున్నారు.

చిల్లర చప్పుడవకుండా జేబులో వేసుకొన్నాడు.

'ఇ-త్రి' అంటే అప్పర్ బెర్త్. ఇప్పుడే వెళ్లాలో యింకొంచెంసేపు వుండొచ్చో తెలీదు.

అయినా 'ఇ-వన్' ఆయన యింకా కూర్చొనే వున్నాడు కదా!

అతని ఆలోచనల్ని చెదరగొడుతూ, "టు డే యిట్స్ గోయింగ్ ఐ థింక్ ఎ బిట్ స్లో..." అన్నాడు కుర్రవాడు.

తల తిప్పినప్పుడు అతని చెంపల మీద జుత్తు షోగ్గా కదులుతోంది. బిజినెస్ ఎగ్జిక్యూటివ్ తలూపేడు. అతడు మళ్లీ కిటికీలోంచి బయటకు చూడ్డంలో మునిగిపోయాడు.

మంత్రిగారు హిందీ పేపరూ, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ బెంగాలీ మాగ్జైన్ చదువుతున్నారు.

భానుమూర్తి ఇలస్ట్రేటెడ్ వీక్లీ తీసి హెడ్డింగులు చూస్తూ పేజీలు తిరగెయ్యసాగాడు.

ఇంతలో తలుపు తెరుచుకొని కాకీబట్టలు వేసుకున్నతను లోపలకొచ్చేడు. భానుమూర్తి టికెట్ కోసం జేబులో చెయ్యి పెడుతూంటే, "నైట్ డిన్నర్ సార్..." అన్నాడు.

అక్కడివరకూ వెళ్లిన చేతిని కాలిమీద గోక్కోవటం కోసం వినియోగించి తల అడ్డంగా ఊపాడు భానుమూర్తి.

మిగతా ముగ్గురి దగ్గరా ఆర్డరు తీసుకొని వాడు వెళ్లిపోయాడు. ఇంతలో మాజీ మంత్రిగారు లేచి బైటకు వెళ్లి వచ్చేరు.

భానుమూర్తి బలంగా ఊపిరి పీల్చుకొని వదిలేడు. నిజానికి తడడు బైటకి వెళ్లాల్సిన అవసరం ఎప్పట్నుంచో వుంది. కానీ కంపార్టుమెంట్‌లోకి రాగానే, వెంటనే మళ్లీ బైటకు వెళ్తే మరీ పల్లెటూరివాడిలా వుంటుందని ఇంతసేపూ ఊరుకున్నాడు. భానుమూర్తి తిరిగి వచ్చేసరికి ముగ్గురూ డిన్నర్ చేస్తున్నారు.

తలుపు తెరిచిన భానుమూర్తి, వాళ్లందరూ ఒక్కసారిగా తనకేసి తిరిగేసరికి ఇరకాటంలో పడ్డాడు. బయటకు వెళ్లిపోదామా అనుకొని, మళ్లీ అది బాగోదని లోపలికి వచ్చి కూర్చున్నాడు.

కుర్రవాడు ఆమ్లెట్‌ని ఫోర్క్‌తో తింటున్నాడు. మంత్రిగారు బాయిల్డ్ ఎగ్‌ని కత్తితో కోస్తున్నారు.

"మీరేం తీసుకోవటం లేదే?" ఇంగ్లీషులో బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అడిగేసరికి తత్తరపడ్డాడు. అప్పటివరకూ అటే చూస్తున్న భానుమూర్తి చప్పున దృష్టిమార్చి, "నేను ట్రైన్ ఎక్కేముందు తినేశానండి," అన్నాడు ఇంగ్లీషులోనే.

ఇది జరిగాక యింక అతనికి కూర్చోబుద్ధి కాలేదు. ఏదో ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ మనసుని తొలిచేస్తూంది. లేచి బర్త్ మీదకు వెళ్లి పడుకున్నాడు. బ్యాగ్‌లో పంచె వుంది, కానీ కట్టుకోవటం యేం బాగుంటుంది? అసలు కట్టుకోవటం ఎక్కడా? బయటకు తీసికెళ్తే తను వెళ్లగానే వీళ్లు నవ్వుకుంటారేమో? వాళ్ల డిన్నర్ పూర్తయింది.

ఆడదాన్లా వున్న కుర్రాడు పూల లుంగీ తీసి అక్కడే కట్టుకున్నాడు. లైట్లు ఆర్పి, బెడ్‌లైటు వేసేరు.

నీలి సబ్యూబ్ లైటింగ్ క్యాబిన్ అంతా పరచుకొని ఉంది. భానుమూర్తికి నిద్ర రావటంలేదు.

కారణం- ఫ్యాను.

చల్లటిగాలి, మొహం మీదకు కొడుతోంది చల్లగా... సూదులతో గుచ్చుతున్నట్లు... దానికితోడు, ఆకలి. చికెన్‌టిక్కా పేరుమీద తిన్న మూడు ముక్కలూ ఎప్పుడో అరిగిపోయాయి.

అటూ ఇటూ పొర్లుతున్నాడు.

కదిలినప్పుడల్లా యిరుకు ప్యాంటు గరగరలాడి చిరాకును కలిగిస్తుంది. ఆ ఇబ్బందితోనే అతడికి తెల్లవారుఝామునెప్పుడో నిద్రపట్టింది.

రెండు గంటలన్నా అతడు నిద్రపోయాడో లేదో మెలుకువ వచ్చేసింది. తెల్లవారిపోతూంది. అందరూ లేచే వున్నారు. వైజాగ్ దగ్గిర పడుతోంది. భానుమూర్తి ఆదరాబాదరా లేచి మొహం కడుక్కుని వచ్చేసరికి స్టేషన్‌లో ఆగింది రైలు. అతడు దిగి టిఫిన్ తిన్నాడు.

అప్పటికిగానీ ఆత్మారాముడు చల్లబడలేదు. నిద్ర లేకపోవటం వలన కళ్లు మండుతున్నా, రాత్రి నుంచి బాధిస్తూన్న ఆకలి తీరటం వల్ల కొంత ప్రశాంతంగా వుంది. అతడు తిరిగి తన కంపార్టుమెంట్‌కి వచ్చేసరికి చిన్న గొడవ జరుగుతోంది.

"నా దగ్గర చిల్లర లేదు," అంటున్నాడు బిజినెస్ ఎగ్జిక్యూటివ్.

కాఫీలవాడు అవతల్నుంచి గోల చేస్తున్నాడు.

"అయిదు రూపాయల చిల్లరుందా?"

"తీసుకొస్తాను సార్."

ఎగ్జిక్యూటివ్, మంత్రిగారి వైపు తిరిగి, "మాసేరా తీసుకొస్తాడట. అట్నుంచి అటే వెళ్లిపోవడానికి ఎత్తు," అన్నాడు ఇంగ్లీషులో,

భానుమూర్తికి తన దగ్గర కుప్పగా వున్న చిల్లర జ్ఞాపకం వచ్చింది. కానీ దాన్ని బయటపెట్టడానికి సిగ్గేసింది.

కుర్రవాడు టాయిలెట్‌కి వెళ్లినట్టునాడు.

"ముందు చిల్లర తీసుకురా- అయిదు రూపాయల నోటిస్తాను."

"అలా ఇవ్వరు బాబూ."

"మరి నీకు అయిదు యివ్వగానే రైలు కదిల్తే," తన లాజిక్కి తనే నవ్వుకుంటూ మాజీ మంత్రిగారన్నారు.

"పరుగెత్తుకొస్తా సార్."

"నమ్మకం ఏమిటోయ్?" అన్నాడు బిజినెస్ ఎగ్జిక్యూటివ్.

"ఈ రైల్వే ప్లాట్‌ఫారం మీద వాళ్లని నమ్మకూడదు. కొంచెం వీలు చిక్కితే. ప్రయాణీకుల్ని మోసం చేస్తారు."

"అవును. ఆ ట్రెండ్ తెలుస్తూందిగా."

ఈలోగా కాఫీవాడు బ్రతిమలాడుతున్నాడు.

"ఈ అర్ధరూపాయి పోతే మళ్లీ పది గ్లాసులమ్మితేగానీ నష్టం పూడదు."

వాడికి హిందీలో సరిగ్గా ప్రవేశం లేక పోవడంతో తడబడుతున్నాడు.

"నీ అర్ధరూపాయి కోసం నా నాలుగున్నరా నష్టపొమ్మంటావా?"

మాజీ మంత్రిగారు నవ్వి, "కొంచెం డబ్బున్నవాడిని చూస్తే ప్రతివాడికి లోకువే," అన్నాడు.

"చూడండి, ఎంత నీట్‌గా మనని మోసం చెయ్యటానికి ప్రయత్నిస్తున్నాడో, ఏడ్చి చచ్చినా వీడికి యివ్వను."

"వాడికెందుకు అంత పంతం. వెళ్లి చిల్లర తేవచ్చుగా."

"అలా అయితే అయిదు రూపాయలూ కొట్టేసే వీలుండదుగా," గార్డు విజిల్ వేసేడు.

కాఫీవాడు కంగారు పడ్తున్నాడు. "బాబ్బాబు మీకు అయిదు ఒక లెక్కలోది కాదు. కానీ నాకు ఆ అర్ధరూపాయి పోతే కష్టం బాబూ, ఇచ్చేయ్యండి. ఇదో మూడు రూపాయిలున్నాయి. తీసుకోండి."

ఏదో విజయం సాధించినట్టూ ఎగ్జిక్యూటివ్ నవ్వేడు. "చూశారా వాడికి ఈ డబ్బు కొట్టెయ్యాలనే ఉంది."

రైలు కూత పెట్టింది.

''ఇలా మోసం చేసే వాళ్లుండబట్టే దేశం తగలబడిపోతోంది,'' అన్నారు మంత్రిగారు.

రైలు నెమ్మదిగా కదిలింది.

కిటికీ పట్టుకొని, ''డబ్బులు బాబూ,'' అంటూ వస్తున్నాడు వాడు. తల అడ్డంగా ఊపుతున్నాడు ఎగ్జిక్యూటివ్. అంతలో వాడి కాలు తడబడినట్టుంది. ప్లాట్‌ఫారం మీద బోర్లాపడ్డాడు.

భానుమూర్తి చప్పున కిటికీ నుండి చూశాడు.

వాడు మోచేతుల మీద లేస్తూ ఒకే తిట్టు గొంతు పగిలేలా అరిచేడు. ''ఒరే లంజా కొడకా...''

గాజులాటి అరిస్టోక్రసీ పటాలున పగిలింది. భానుమూర్తి చువ్వలా లేచేడు.

ఫ్యాంటు జేబులో కర్చీఫ్ ఉండగా చుట్టిన రెండు గుప్పెళ్ల చిల్లరలోంచి అర్ధరూపాయి కాసు తీసి ఊహించని వేగంతో ప్లాట్‌ఫారం మీదకు విసిరేడు.

ఆ హడావుడిలో చిల్లర క్యాబిన్‌లో నలు మూలాల పడింది. దాన్ని పట్టించుకోకుండా కాఫీ వాడు ఆ అర్ధరూపాయిని తీసుకున్నదీ లేనిదీ చూసి, తీసుకోవటం గమనించి సంతృప్తిపడి వెనుదిరిగాడు.

ఎగ్జిక్యూటివ్, మాజీ మంత్రిగారూ భానుమూర్తి వైపు కళ్లప్పగించి చూడసాగారు.

భానుమూర్తి మోకాళ్ల మీద వంగి చిల్లర ఏర సాగేడు. పుస్తకాల వాడికీ, కాఫీ వాడికీ ఇచ్చిందిపోను, మిగతా డబ్బంతా లెక్క సరిపోయే వరకూ మూల మూలలన్నీ వెతికి, చిల్లర పోగుచేసేడు.

''ప్లీజ్ గివ్ మి యువర్ రుపీస్,'' అని నాలుగున్నర చిల్లర ఇచ్చేడు.

కడుపునిండా తినటం వల్ల నిద్ర ముంచు కొస్తోంది ఫ్యాంట్ విప్పి, బ్యాగ్ లోంచి పంచె తీసి కట్టు కున్నాడు. ఆ తరువాత రాడ్ పట్టుకొని పై బర్త్ మీదకి ఎక్కి, బ్యాగ్ తలక్రింద పెట్టుకుని, ఆ తరువాత రెండు నిముషాలకల్లా నిద్రపోయాడు.

*స్వాతి మాసపత్రిక, 1980*



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613



శ్రీ అట్లూరి & జలపతి

# 2023లో హడావిడి వీటిదే

2022వ సంవత్సరం తెలుగు సినిమాని అంత ర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. ఆస్కార్ ముంగిట నిలిపింది. అంతేకాదు 2022 తెలుగు సినిమాలకు పూర్తిస్థాయి పాన్ ఇండియా మార్కెట్ కల్పించింది. ఆ విధంగా గతేడాది తెలుగు సినిమా ఒక కొత్త వైభవాన్ని చూసింది. మరి 2023 ఎలా ఉండబోతుంది? ఏ ఏ సినిమాలు మనలని పలకరించనున్నాయి. ఏ సినిమా లకు అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. వీటన్నంటిపై ఓ లుక్కేద్దాం.


### సంక్రాంతి సినిమాలతో 2023 సందడి షురూ...

2023 జనవరి మొదటివారంలో చెప్పుకోదగ్గ సినిమాలు రాలేదు. నిజమైన సందడి మొదలైంది సంక్రాంతి సినిమాలతోనే. మూడు తెలుగు సినిమాలు, రెండు అనువాద చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. అనువాద చిత్రాలను పక్కన పెడితే స్ట్రెయిట్ తెలుగు సినిమాలపైనే మన అంచనాలను నిలుపుదాం.

### వీరసింహారెడ్డి

అఖండ సినిమాతో నందమూరి బాలకృష్ణ తన విశ్వరూపాన్ని చూపారు. నటుడిగానే కాదు బాక్సాఫీస్ వద్ద కూడా తన నిజమైన సత్తా ఇదీ అని చాటి చెప్పారు అఖండతో. అంతకుముందు బాలయ్యతో 50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తీసేందుకు నిర్మాతలు తెగ ఆలోచించేవారు. ఇపవిడు 100 నుంచి 120 కోట్లకు ఆయన సినిమాల బడ్జెట్ పెరిగింది. మార్కెట్ కూడా అంతే స్థాయిలో పెరగడం విశేషం.

అఖండ తర్వాత వస్తున్న చిత్రం కావడం, బాలయ్య నిర్వహిస్తున్న 'అన్ స్టాపబుల్' టాక్ షో బాగా ప్రాచుర్యం పొందడం, 'జై బాలయ్య' అనే పిలుపులు యూత్‌కి ఎక్కడం వంటి కారణాలతో వీరసింహారెడ్డికి బాగా క్రేజ్ ఏర్పడింది. పైగా దర్శకుడు గోపీచంద్



మలినేని ఇంతకుముందు తీసిన క్రాక్ పెద్ద హిట్ అయింది. ఆ సెంటిమెంట్ కూడా దీనికి అదనపు ఆకర్షణ. మొత్తమ్మీద, 2023 బాలయ్య చిత్రంతో ఘనంగా ప్రారంభం.

## వాల్తేర్ వీరయ్య

మెగాస్టార్ చిరంజీవి తన రెండో ఇన్నింగ్స్‌ని ఘనంగా ప్రారంభించారు. 100 కోట్లు, 150 కోట్ల రెవెన్యూ తన సినిమాలతో చూపించారు. అయితే, గతేడాది నుంచి చిరంజీవి గ్రాఫ్ కొంత తగ్గింది. ఆచార్య దారుణంగా పరాజయం పొందడం, గాడ్ ఫాదర్ సో సో అనిపించుకోవడంతో వీరసింహారెడ్డితో పోల్చితే హైప్ విషయంలో ఇది కొంచెం వెనుకపడింది. అయితే, చిరంజీవి చిరంజీవే కదా. ఆయన సినిమా ఎప్పుడు విడుదలైనా థియేటర్ల ముందు ఉండే కోలాహలం వేరు. అందుకే, వాల్తేర్ వీరయ్యపై అంచనాలు బాగా ఏర్పడ్డాయి. గత చిత్రాల ఫలితాలతో సంబంధం లేకుండా ఈ సినిమా వ్యాపారం జరిగింది.

ఈ ఏడాది పెద్ద సినిమాల్లో ఇదొకటి.

జనవరిలో కేవలం రెండు తెలుగు పెద్ద చిత్రాలే ఆసక్తిని రేపేవి ఉంటే ఫిబ్రవరిలో మాత్రం పాన్ ఇండియా చిత్రాలు, మధ్యస్థ చిత్రాల సందడి ఎక్కువ ఉండబోతుంది.

## మైఖేల్

ఇంతకుముందు రాజమౌళిలాంటి పెద్ద దర్శకులు, ప్రభాస్, ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి పెద్ద హీరోలు మాత్రమే పాన్ ఇండియా కలలు కనేవారు. ఇప్పుడు సీన్ మారింది. కథలో దమ్ముంటే, కథనంలో మేటర్ ఉంటే... ఎవరి సినిమా అయినా చూస్తాం అని పాన్ ఇండియా ప్రేక్షకులు నిరూపించారు. కాంతర, కార్తికేయ *2* సినిమాల విజయం అందరికీ స్ఫూర్తి ఇచ్చింది. దాంతో, ఇంకా హీరోగా పూర్తిస్థాయిలో నిలబడని సందీప్‌కిషన్ కూడా పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేపట్టారు. అదే... మైఖేల్ అనే చిత్రం.



ఇందులో తమిళ హీరో విజయ్ సేతుపతి కూడా ఉన్నారు. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఒకేసారి ఫిబ్రవరి 3న విడుదల కానుంది. హీరో విషయంలో కాదు కానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి ఇది కూడా పెద్ద చిత్రమే.

## అమిగోస్

ఒక్క సినిమా భారీ విజయం సాధిస్తే చాలు ఆ హీరోకున్న ఇమేజ్, క్రేజ్ మొత్తం మారిపోతాయి. అదే జరిగింది కళ్యాణ్‌రామ్ విషయంలో. *బింబిసార* బ్లాక్ బస్టర్ కావడంతో కళ్యాణ్‌రామ్ చేసే కొత్త సినిమాలపై అంచనాలు పెరిగాయి. కళ్యాణ్‌రామ్ కూడా అంచనాలు అందుకునేలా తన వ్యూహాన్ని మార్చుకున్నారు. అలా చేసిన చిత్రం అమిగోస్. ఈ సినిమా ప్రత్యేకత ఏంటంటే... కళ్యాణ్‌రామ్ మూడు పాత్రల్లో కనిపిస్తారు. మనుషులను పోలిన మనుషులు ఉంటారు కదా అలాంటి కాన్సెప్ట్ ఈ సినిమాకి ఆధారం.

ఫిబ్రవరి 10న రానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

## దాస్ కా ధమ్కీ

వివాదాలకు చిరునామా యువ హీరో... విశ్వక్ సేన్. అర్జున్ దర్శకత్వంలో మొదలైన ఒక సినిమా

నుంచి తప్పుకున్న ఈ యువ హీరో తీసిన తాజా చిత్రం దాస్ కా ధమ్కీ. అవును. అతనే తీశాడు. ఈ సినిమాకి అతనే దర్శకుడు. ఆయన తండ్రి నిర్మాత. పాటలు, టీజర్‌తో ఇప్పటికే అంచనాలు పెంచేసింది. యువ హీరోల సినిమాల్లో ఇది ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్. శివరాత్రి కానుకగా ధమ్కీ ఫిబ్రవరి 17న విడుదల కానుంది.

## సార్

ధనుష్ స్థాయి జాతీయం నుంచి అంతర్జాతీయం వరకు పాకింది. ఇటీవలే ఒక హాలీవుడ్ చిత్రంలో కీలక పాత్ర పోషించిన ధనుష్ చూపు ఇప్పుడు తెలుగు మార్కెట్ పై పడింది. ఆయన నటిస్తున్న మొదటి తెలుగు చిత్రం సార్. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందించిన ఈ సినిమాకి నిర్మాత సూర్యదేవర నాగవంశీ.

ధనుష్ మొదటి తెలుగు సినిమా కావడంతో పాటు ఇప్పటివరకు బయటికి వచ్చిన పబ్లిసిటీ మెటీరియల్ ఆసక్తిని రేపింది. తెలుగు, తమిళ్ భాషల్లో ఒకేసారి విడుదల కానున్న సార్ కూడా ఈ ఏడాది ఇంపార్టెంట్ మూవీస్‌లో ఒకటి. శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 17న థియేటర్లలోకి రానుంది ఈ చిత్రం.

## శాకుంతలం

దర్శకుడు గుణశేఖర్, సూపర్ హీరోయిన్ సమంత, అగ్ర నిర్మాత దిల్‌రాజు... ఈ ముగ్గురి కలయికలో రూపొందిన మూవీ శాకుంతలం. కాళిదాస్ రాసిన సంస్కృత కావ్యం అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా తీసిన ఈ భారీ చిత్రం... పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. మహాభారతంలోని ఒక ఉపకథ. భారతీయులందరికీ అర్థమయ్యే, నచ్చే కథ.

ఇలాంటి సినిమాలకు గ్రాండియర్ ముఖ్యం. అందుకే గ్రాఫిక్స్ విషయంలో, సెట్స్ విషయంలో ఈసారి అజాగ్రత్తగా ఉండకుండా భారీదనం ఉట్టిపడేలా తీయాలనే కసితో గుణశేఖర్ తీశారు. ఫిబ్రవరి 17న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్ చూస్తేనే అర్థమవుతుంది... విజువల్స్ పరంగా ఈసారి గుణశేఖర్ రాజీ పడలేదని. సమంతకి దేశమంతా పాపులారిటీ ఉంది. క్రేజ్ కూడా ఉంది. కాబట్టి ఆమె ఈ సినిమాకి జాతీయ స్థాయిలో ప్రచారం తీసుకొస్తుంది.



### దసరా

మార్చి నెలలో విడుదల కానున్న ఏకైక పెద్ద చిత్రం... దసరా. నాని ఇప్పటివరకు చాలా హిట్స్ అందుకున్నారు. కానీ, నాని పాన్ ఇండియా ప్రయత్నం చెయ్యలేదు. ఈ సారి ఒక మెట్టు ఎక్కాలని కసిగా ఉన్నారు. చాలా స్పీడ్‌గా సినిమాలు చేసే నాని దసరా విషయంలో మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారనడంలో సందేహం లేదు.


నానికి ఇది మొదటి పాన్ ఇండియా సినిమా. దాంతోపాటు, కెరీర్‌లో మొదటిసారి పూర్తిగా తెలంగాణ యాసలో డైలాగ్‌లు చెప్పున్నారు. ఇంతకు ముందు తెలంగాణ నేపథ్యంగా ఎంసీఏ వంటి సినిమాలు చేసినా డైలాగులు మాత్రం యాస లేకుండా చెప్పారు. దసరాలో మాత్రం పక్కా మాస్ లుక్‌తో తెలంగాణ యాసలో అదరగొట్టారని టాక్. అందుకే, ఈ సినిమాపై అంత ధీమాగా ఉన్నారు నాని.

మార్చి 30న విడుదల కానున్న ఈ సినిమా నాని కెరియర్‌లో అత్యధిక బడ్జెట్ చిత్రం. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించింది.

### రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు

ధమాకా సినిమాతో ఒక్కసారిగా జోష్‌లోకి వచ్చారు రవితేజ. మాస్ మహారాజా మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. దాంతో ఈ ఏడాది కూడా రెండు భారీ సినిమాలతో పలకరిస్తారు. వాల్తేర్ వీరయ్య గెస్ట్ పాత్ర కాకుండా *రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు* అనే రెండు చిత్రాల్లో హీరోగా నటిస్తున్నారు.

ఇందులో *రావణాసుర* ఏప్రిల్ 7న విడుదల కానుంది. లాయర్‌గా నటిస్తున్నారు ఇందులో. ఈ సినిమా ప్రత్యేకత ఏంటంటే ఐదుగురు హీరోయిన్లు ఈ సినిమాలో నటిస్తున్నారు. ఇక రవితేజ కెరియర్ లోనే భారీ బడ్జెట్ చిత్రంగా తెరకెక్కుతున్న మూవీ *టైగర్ నాగేశ్వరరావు*. అంతేకాదు, రవితేజకిది మొదటి పాన్ ఇండియా చిత్రం కానుంది. ఐదు భాషల్లో విడుదల కానున్న *టైగర్ నాగేశ్వరరావు* 1970లలో




ఆంధ్రప్రదేశ్‌లో పేరుమోసిన గజదొంగ ఆధారంగా తెరకెక్కుతోంది. స్టూవర్టుపురం దొంగల చరిత్ర ఇది. ఈ సినిమా 2023 ద్వితీయార్థంలో విడుదల అవుతుంది.

### ఉగ్రం

కామెడీ చిత్రాల నుంచి సీరియస్ చిత్రాల వైపు విజయవంతంగా వచ్చేశారు అల్లరి నరేష్. అల్లరిని పక్కన పెట్టి కాన్సెప్ట్‌ని పట్టుకున్నారు. ఇంతకుముందు *నాంది* అనే మంచి చిత్రం తీసిన యువ దర్శకుడు విజయ్ కనకమేడల తీస్తున్న మరో చిత్రం... ఉగ్రం. ఇది ఏప్రిల్‌లోనే రానుంది.

### విరూపాక్ష

రెండేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నారు యువ హీరో సాయిధరమ్‌తేజ్. బైక్ ప్రమాదం కారణంగా సినిమాలకు దూరం కావాల్సి వచ్చింది తేజ్. ఇప్పుడు మళ్లీ బిజీ అవుతున్నారు. సాయిధరమ్‌తేజ్ కెరీర్‌లో భారీ చిత్రంగా వస్తున్న చిత్రం విరూపాక్ష. ఇది కూడా పాన్ ఇండియన్ మూవీ. సుకుమార్ దగ్గర పని చేసిన యువకుడు ఈ సినిమాకి దర్శకుడు. తెలుగులో ఇప్పటివరకు రాని ఒక కొత్త జోనర్‌లో ఇది రూపొందుతోంది. ఏప్రిల్ 28న విడుదల కానుంది విరూపాక్ష.

## కస్టడీ

నాగచైతన్య ఇప్పటికే బాలీవుడ్‌లోకి అడుగు పెట్టాడు కానీ సక్సెస్ అందుకోలేకపోయాడు. అయితే, ఈ సారి తమిళ మార్కెట్ పై దృష్టి పెట్టి తమిళనాట మంచి దర్శకుడిగా పేరొందిన విక్రమ్‌ప్రభుతో చేతులు కలిపారు. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో ఒకేసారి విడుదల కానుంది. మేస్ట్రో ఇళయరాజా తన కుమారుడు యువన్ శంకర్ రాజాతో కలిసి సంగీతం ఇవ్వడం ఈ సినిమా మరో ప్రత్యేకత. మే 12న రిలీజ్.


## హనుమాన్

తేజ సజ్జా అనే కుర్ర హీరో గురించి ఇంకా తెలుగు ప్రేక్షకులకే పూర్తిగా తెలియదు. ఈ కుర్ర హీరోతో ఒక సూపర్ హీరో సినిమా తీయాలనుకోవడం సాహసమే. కానీ, దర్శకుడు ప్రశాంత్‌వర్మ తన విజన్ మీద నమ్మకంతో బరిలోకి దిగారు. తేజ హీరోగా సినిమా తీసి టీజర్ వదిలితే ఆయన అనుకున్నట్లే దేశమంతా చర్చ జరిగింది. ఈ సినిమా మేకింగ్, గ్రాఫిక్స్ పై సోషల్ మీడియాలో పాజిటివ్ స్పందన వచ్చింది. దాంతో, ఈ సినిమాకి ముందుగానే భారీ బిజినెస్ అవుతోంది. అంతేకాదు, దీన్ని ఏకంగా 12 భాషల్లో విడుదల చెయ్యనున్నారు. చైనీస్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా రిలీజ్ కానుంది. ఇది కూడా మే 12నే విడుదల అవుతుంది.

## ఏజెంట్

అఖిల్ అక్కినేని హీరోగా ఇప్పటికే పలు సినిమాల్లో నటించాడు కానీ ఈ యువ హీరోకి సరైన హిట్ పడలేదు. అందం, నట వారసత్వం ఉంది కానీ యూత్ హీరోగా ఇంకా నిలదొక్కుకోలేదు. కాకపోతే, హిట్ చిత్రాల దర్శకుడు సురేందర్ రెడ్డితో చేతులు కలపడంతో ఒక్కసారిగా అతని కొత్త చిత్రంపై అందరి దృష్టి పడింది. ఏజెంట్ అనే చిత్రం వీరి కలయికలో వస్తోంది. ఇది కూడా పాన్ ఇండియా చిత్రమే.

ఈ సినిమా కోసం అఖిల్ తనని తాను పూర్తిగా మార్చుకున్నాడు. సిక్స్ ప్యాక్, 8 ప్యాక్ దేహంతో కొత్తగా




కనిపిస్తాడు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇది వేసవి సెలవుల్లోనే విడుదల కానుంది.

## ఖుషి

రాకెట్‌లా దూసుకొచ్చిన యువ హీరో... విజయ్ దేవరకొండ. గతేడాది లైగర్ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో ఎదురుదెబ్బలు తిన్నాడు విజయ్. అయితే, కుర్రకారులో క్రేజ్ మాత్రం తగ్గలేదు. 2023లో విజయ్ దేవరకొండ కనిపించే చిత్రం ఖుషి. విజయ్‌కున్న పాపులారిటీకి తోడు సమంత క్రేజ్ తోడయ్యింది ఈ సినిమాలో. విజయ్ దేవరకొండ, సమంత లవర్స్‌గా నటిస్తున్నారు ఈ సినిమాలో.

నిన్ను కోరి, మజిలీ, టక్ జగదీష్ వంటి చిత్రాలు తీసిన శివ నిర్వాణ ఈ చిత్రానికి దర్శకుడు. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న మూవీ ఇది. అన్ని రకాలుగా ఇది ఆసక్తిని రేపుతోన్న, అంచనాలను పెంచుతోన్న చిత్రం. ఏప్రిల్, మే నెలల్లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది.

## స్పై

గతేడాది విడుదలైన కార్తికేయ *2* సినిమాతో యువ హీరో నిఖిల్ పెద్ద మార్కెట్ సంపాదించుకున్నారు. తెలుగులోనే కాదు హిందీ మార్కెట్‌లో కూడా గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత వచ్చిన *18* పేజెస్ ఆడలేదు కానీ నిఖిల్‌కి మార్కెట్, ఇమేజ్ బాగా పెరిగింది అనేది వాస్తవం. కార్తికేయ *2* ఇచ్చిన ఉత్సాహంతో మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ మొదలు పెట్టాడు. అదే స్పై. పేరులో ఉన్నట్లే ఇదొక జేమ్స్ బాండ్ తరహా గూఢచారి చిత్రం.

కొత్త దర్శకుడు తీస్తున్న సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు నచ్చేలా భారీ ఖర్చుతో తీస్తున్నారు. వేసవి సెలవల్లో విడుదల కానుంది స్పై.

## ఆదిపురుష్

ఆదిపురుష్... ఈ సినిమా కోసం దేశమంతా ఎదురుచూస్తోంది. నిజానికి ఈ జనవరిలోనే విడుదల కావాలి. అయితే, టీజర్ విడుదలైన తర్వాత నెగెటివ్ కామెంట్స్ ఎక్కువ వచ్చాయి. గ్రాఫిక్స్ క్వాలిటీ బాగా లేదు అన్న మాట వినిపించడంతో మళ్లీ వాటిని కొత్తగా చేస్తున్నారు. అందుకోసం సినిమాని జనవరి నుంచి జూన్‌కి వాయిదా వేశారు.

ప్రభాస్ తన కెరీర్‌లో మొదటిసారిగా ఒక పౌరాణిక చిత్రంలో నటిస్తున్నారు. ఆదిపురుష్ రామాయణం ఆధారంగా తెరకెక్కిన చిత్రం. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ రాముడిగా కనిపిస్తారు. జేమ్స్ కామెరూన్ అవతార్ లో ఈ సాంకేతికత వాడారో అచ్చంగా అదే సాంకేతిక పరిజ్ఞానంతో ఈ చిత్రాన్ని తీశారు. ప్రభాస్‌కి ఇప్పటికే దేశమంతా గొప్ప క్రేజ్ ఉంది. పైగా ప్రస్తుతం మన దేశంలో 'హిందూ దేవుళ్లు, సంస్కృతి'పై తీస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద కోట్లు కొల్లగొడుతున్నాయి. అందుకే, ఆదిపురుష్ భారీ చిత్రంగా, మోస్ట్ అవైటెడ్ మూవీగా పేరు తెచ్చుకొంది.

2023లో భారీ ఇండియన్ సినిమాల్లో ఇది ఒకటి.


## భోళా శంకర్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న *భోళా శంకర్* తమిళంలో హిట్టైన వేదాలం అనే సినిమాకి రీమేక్. మెహెర్ రమేష్ దర్శకుడు. సెంటిమెంట్ చిత్రంగా తెరకెక్కుతోంది.

## డీజే టిల్లు 2

గతేడాది *డీజే టిల్లు* బాక్సాఫీస్ వద్ద సౌండ్






మామూలుగా వినిపించలేదు. చిన్న చిత్రాల్లో భారీ లాభాలు చూపించిన సినిమా అది. ఈ సినిమాకి సీక్వెల్ రూపొందుతోంది. ఈ సీక్వెల్ పై అంచనాలు చాలా ఉన్నాయి. సిద్దూ జొన్నలగడ్డతో అట్లుంటది మరి.

## హరిహర వీరమల్లు

పవన్‌కళ్యాణ్, దర్శకుడు క్రిష్... వింతైన కాంబినేషన్. క్రిష్ వైవిధ్య చిత్రాల దర్శకుడు. కథను నమ్ముకొని గ్రాండ్‌గా తీస్తున్న క్రిష్ హరిహర వీరమల్లు సినిమాని చాలా ఛాలెంజింగ్‌గా తీసుకొని తెరకెక్కిస్తున్నారు. ఇక పవన్‌కళ్యాణ్ కెరీర్‌లో ఇది అత్యంత భారీ చిత్రం. అలాగే, పవన్‌కళ్యాణ్‌కి ఇది మొదటి పాన్ ఇండియా చిత్రం.

మొఘుల్ కాలంలో మంచి దొంగగా పేరొందిన ఒక వీరుడి గాథ ఇది. ఆ వీరుడి పాత్రలో పవన్‌కళ్యాణ్ నటిస్తున్నారు. భారీ సెట్లు, గ్రాఫిక్స్‌తో మరో బాహుబలిలా తీస్తున్నారట. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదల తేదీ ఖరారు కాలేదు కానీ ఈ ఏడాది ఆగస్టులో విడుదలయ్యే అవకాశముంది.

ఈ సినిమాకోసం పవన్‌కళ్యాణ్ మల్ల యుద్ధంలో శిక్షణ తీసుకున్నారు. మార్షల్ ఆర్ట్స్‌లో మరోసారి మెళకువలు నేర్చుకున్నారు. ప్రత్యేక శ్రద్ధతో ఈ సినిమా చేస్తున్నారు పవన్‌కళ్యాణ్.

## సలార్

ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్‌లు ఈ ఏడాది సినిమాలు విడుదల చేసే ఛాన్స్ లేదు. అయితే, మరో పెద్ద హీరో ప్రభాస్ మాత్రం రెండు సినిమాలు తీసుకు రానున్నారు. ఆదిపురుష్‌తో పాటు 2023లో ప్రభాస్ నుంచి రానున్న మూవీ సలార్.

'ఇది 2023 సాల్ (సంవత్సరం) కాదు సాలార్,' అంటూ 2023ని సలార్ సంవత్సరంగా ప్రకటించారు అభిమానులు. అంతగా ఈ సినిమా కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఏ రకంగా చూసినా సలార్ 2023లో అతి భారీ ఇండియన్ చిత్రం.

రాజమౌళి తర్వాత అంతటి క్రేజ్ తెచ్చుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్. కేజీఎఫ్ సినిమాలతో ఇండియా అంతా తన బ్రాండ్ నేమ్‌ని సృష్టించుకున్నాడు ప్రశాంత్ నీల్. అంతటి దర్శకుడు ప్రభాస్‌తో సినిమా తీస్తే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని అంటుతాయి కదా. గనుల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామా సెప్టెంబర్ 28న విడుదల కానుంది. ప్రభాస్, శృతిహాసన్ జంటగా నటించిన ఈ సినిమా 1000 కోట్లు వసూళ్లు అందుకునే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ❀



www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666  +1 424-253-0800**

# WE ARE LOOKING

## for FRANCHISEE PARTNERS

CURIE LEARNING

*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**